www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

శుక్రవారం

# వెలుతురు

రంగారెడ్డి। 03, మే 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 344, పేజీలు: 12, వెల: రూ.5/-



## తెలంగాణలో భానుడి భగభగలు

- మేలో అంతుకుమించి నిప్పల కుంపటి
- వాతావరణశాఖ హెచ్చరిక
- ఛత్తీస్‌ఘడ్ నుంచి ద్రోణి విస్తరణ
- ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,మే2(వెలుతురు): ఎండలు మండుతున్న వేళ కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే

మిగతా..2లో

## ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

- 9 వరకు నామినేషన్ల స్వీకరణ

హైదరాబాద్,మే2(వెలుతురు): వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్లు కూడా ప్రారంభ మయ్యాయి. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆమర తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మం–వరంగల్–నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక

మిగతా..2లో






## కెసిఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్, బిజెపిల్లో దడ

- అందుకే ఆగమేగాల మీద 48 గంటల నిసేధం
- కేంద్రం చేతిలో ఇసి కీలుబొమ్మగా మారింది
- మా ఫిర్యాదులపై మాత్రం పట్టింపు లేదు
- రేవంత్ భాషపై ఫిర్యాదు చేసిన చర్యల్లేవ్
- మీడియా సమావేశంలో కెటిఆర్

హైదరాబాద్,మే2(వెలుతురు): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే మోడీ,రేవంత్ ఒక్కటై ఇసితో నిషేధం విధించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉరితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుంది. ఈ మాటలు ఈసీకి వినిపించవు. అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన మాట్లాడితే గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారు అని కేటీఆర్ తెలిపారు. బడా భాయ్.. చోటా భాయ్ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే.. తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలి. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశాం. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్యలేదు.

మిగతా..2లో




# ఆదివాసులపై బిజెపికి ప్రేమ లేదు

- పోడు భూముల పరిష్కారంలో కెసిఆర్ నిర్లక్ష్యం
- ఆదివాసీ మహిళ సుగుణకు టిక్కెట్ ఇచ్చాం
- తుమ్మిడిహట్టిని నిర్లక్ష్యం చేసిన కెసిఆర్
- టిక్కెట్ ఇవ్వకుండా సోయం బాపూరావుకు అవమానం
- రిజర్వేషన్లు ఉండాలంటే..కాంగ్రెస్ గెలవాలి
- ఆదిలాబాద్ సభలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

ఆసిఫాబాద్,మే2(వెలుతురు): ఆదివాసులపై బీజేపీకి ప్రేమ లేదని, వారిపై వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో సోయంబాపు రావు ఎంపీగా గెలిపిస్తే బీజేపీ ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసుల పట్ల బీజేపీకి ప్రేమ ఉంటే ఇక్కడి ఎంపీకి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని నిలదీశారు. చివరికి సోయం బాపురావుకు బీజేపీ టికెట్ ఇవ్వకుండా అవమానించిందని ధ్వజమెత్తారు. ఆసిఫాబాద్‌లో గురువారం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ పాల్గొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 'జనజాతర' భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పేదోళ్లను బీజేపీ అభ్యర్థి గొడం నగేష్ అవమానిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు జిల్లా అభివృద్ధికి ఏం చేయలేదన్నారు.

మిగతా..2లో

## మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- సిద్దిపేటకు హరిష్ రావు నుంచి విముక్తి
- హరీష్ రావు రాజీనామా సిద్ధం చేసుకోవాల్సిందే
- పంద్రాగస్ట్ కల్లా 2 లక్షల రుణమాఫీ చేసి చూపుతా
- కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి పేదల భూములు కొల్లగొట్టాడు
- సిద్దిపేట కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ విమర్శలు


సిద్దిపేట,మే2(వెలుతురు): ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మెదక్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ గెలవబోతోందంటే దానికి కార్యకర్తలే కారణమన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధుకు

మిగతా..2లో

## గుజరాత్ పెత్తనం.. తెలంగాణ ఆత్మగౌరవం

- ఎన్నికల్లో కొత్త ఎత్తుగడలు..వ్యూహాలతో రేవంత్
- మోడీకి సవాళ్లు విసురుతున్న సిఎం రేవంత్
- నేడు ప్రత్యేక మేనిఫెస్టో ఆవిష్కరణ

హైదరాబాద్,మే2(వెలుతురు): తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. అదీ గుజరాత్ పెత్తనం ఏంటన్న దానిపైన. ఇటీవల ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నాగడ్డపై వచ్చి..నన్నే బెదరిస్తారా అంటూ హూం కరించారు. ఇకపోతే తెలంగాణలో బిజెపితో పరమాదం ఉందని గుర్తించిన రేవంత్ రెడ్డి దానిని ఎదుర్కొనేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. అందుకే ఢిల్లీ పోలీసుల కేసుతో బిజెపిని ఇరుకున పెట్టేందుకు ఘాటుగానే స్పందిస్తున్నారు.



అలాగే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే.. రాష్ట్రానికి ఏం చేస్తామనేదాన్ని ఆయన వెల్లడించనున్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ 'న్యాయ్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలు ఏమిటన్నది చెప్పబోతున్నారు. అలాగే బిజెపి పదేళ్లుగా తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డని ప్రచారం చేస్తున్నారు. అంతేగాకుండా 'గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరు ఇదని అన్నారు. కుట్రలకు పాల్పడుతున్న భాజపాకు నిజాం, రజాకార్లకు పట్టిన గతే పడుతుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగానే హెచ్చరిస్తున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జనజాతర సభలో, చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని లింగంపల్లిలో, మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోని

మిగతా..2లో



## 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం..!

- ఇంతలా చేసిన వాడికి ఓటెందుకు వేయాలో అడగండి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ పిలుపు

శివమొగ్గ,మే2(వెలుతురు): మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మోస్ట్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. ' ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి , వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార సంఘటన. ఓట్ల గురించి వాళ్లు అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా

మిగతా..2లో

## నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

- కెసిఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నం
- కెసిఆర్ పంథాలోనే సిఎం రేవంత్
- బిజెపి నేత బండి సంజయ్ ఆరోపణలు

హైదరాబాద్,మే2(వెలుతురు): ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ



సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరి గానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరు గార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి

మిగతా..2లో

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

- బెయిల్ తీర్పు మే 6కు వాయిదా

న్యూఢిల్లీ,మే2(వెలుతురు): దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని జడ్జి కావేరి బవేజా గురువారం ప్రకటించారు. కాగా ఇదివరకే కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఏప్రిల్ 22న తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. గురువారం జైలా లేదా బెయిలా అనేది తేలుతుందని అంతా భావించారు.



## వారణాసిలో 13న మోడీ నామినేషన్

- భారీ ర్యాలీ నిర్వహించేలా ఏర్పాట్లు

వారణాసి,మే2(వెలుతురు): ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు.



## నేటిరాత్రి 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర

- రామగుండంలో రాత్రి 8గంటలకు రోడ్‌షో
- నేటి నుంచి వరుసగా ప్రచార షెడ్యూల్

హైదరాబాద్,మే2(వెలుతురు): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్రను బీఆర్ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి. ఈ నెల 3వ తేదీన శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షో ముందు ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనుంది.

మిగతా..2లో



## అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు

కాంగ్రెస్ సోషల్ మీడియాకు చెందిన ముగ్గురి అరెస్ట్



హైదరాబాద్,మే2(వెలుతురు): బీజేపీ అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ మన్నె సతీష్ తో పాటు నవీన్, తస్లీమాలను అరెస్ట్ చేశారు. బీజేపీ నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఢిల్లీ పోలీసుల నోటీసుల కంటే ముందే హైదరాబాదులో కేసు నమోదైంది. గురువారం ముగ్గురిని అరెస్ట్ చేసి హైదరాబాద్ సీపీఎస్‌కు తరలించారు. కాగా రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారన్న వివాదం నేపథ్యంలో 'డీప్‌ఫేక్' వీడియోలపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నందున

మిగతా..2లో

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు

**4వ తేదీ వరకు గడువు పెంపు**

హైదరాబాద్,మే2(వెలుతురు): ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన ఫీజు గడువును తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. వాస్తవానికి గురువారంతో ఈ గడువు ముగియగా.. విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును మే 4 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ కూడా టీఎస్‌బీఐఈ ఖాతాకు అదే తేదీలోగా ఫీజులు చెల్లించాలని సూచించింది. తెలంగాణలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 12 వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి.

## ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.

## నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి..

హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు.

వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది.. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు. రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ కన్ఫెష సర్టిడ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని.. నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. రాధాకిషన్ రావు ప్రతిమ హోటల్ లోని 314 రూంలో ఉంటూ తన ఫోన్‌తో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వాళ్ల పైసలు పట్టుకున్నారని గుర్తు చేశారు. ఇదంతా కేసీఆర్ తో జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర ఇద న్నారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగమంతా నడిపారన్నారు. అసలు కథ ఏందంటే ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని స్పష్టం చేసారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు టిక్కెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్ రాన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు కాంగ్రెస్ కు సంబంధం లేదు.. ఆయన కార్యకర్త కానేకాదు... ఏనాడు ఉద్యమాల్లో పాల్గొనలేదు..అసెంబ్లీ ఎన్నికల నుండే రాజేందర్ రావును ప్రభాకర్ రావు తెర ముందుకు తీసుకొచ్చారన్నారు. కోట్ల రూపాయలు రాజేందర్ రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బులు ఇప్పించారని బండి సంజయ్ రోపించారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారని.. కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ వేరొకరు ఆశిస్తున్నప్పటికీ.. ఆయనకు సీఎంకు పూర్తి మద్దతు ఇచ్చినప్పటికీ ఈ తతంగం నడపడంవల్లే ఆయనకు టిక్కెట్ రాలేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈ విషయం తెలియదా? డబ్బులు ముట్టజెప్పారనే దీనిపై స్పందించడం లేదా? చెప్పాలన్నారు.

కేసీఆర్ ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్‌రావు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటివరకు కేసీఆర్‌పై చర్యలెందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు.

## అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి..

డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని, ప్రసారాన్ని అరికట్టేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని న్యాయవాదుల బృందం ఈ పిల్‌లో కోరింది. సీనియర్ న్యాయవాది జయంత్ మెహతా బుధవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్‌సింగ్ అరోరాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు ఈ పిటిషన్ గురించి ప్రస్తావించారు. డీప్‌ఫేక్ వీడియోలపై ఫిర్యాదు చేసినప్పటికీ ఈసీ స్పందించలేదన్నారు. ఎన్నికలవేళ చక్కర్లు కొడుతున్న డీప్‌ఫేక్ వీడియోలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పిటిషన్ సక్రమంగా ఉంటే గురువారం విచారణ చేపడతామని తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే ఈ నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# ఆదివాసులపై బిజెపికి ప్రేమ లేదు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ మొదటి సారిగా ఆదివాసీ మహిళకు ఎంపీగా అవకాశం ఇచ్చిందని తెలిపారు. మహిళలంతా కలిసి సుగుణను ఎంపీగా గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌లో సాగునీరు, పోడు భూముల సమస్య ఉందని చెప్పుకొచ్చారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. సీసీఐ మూతపడితే కేసీఆర్, మోదీ పట్టించుకోలేదని మండిపడ్డారు. జిల్లాలో చాలా వనరులు ఉన్నా.. ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 3నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు కులగనణ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలియచేశారు. బీజేపీ పార్టీపై విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

దేశంలో రాజ్యాంగాన్ని మర్చేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ దేశంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. అందుకే 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు చేయలేదని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న రహస్య ఒప్పందం నడిచిందని అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 8 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అన్నారు. ఓటు వేసి రిజర్వేషన్‌ను రద్దు చేయించుకుంటారా అని ప్రజలను అడిగారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు. ఇవి మాట్లాడితే తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తుందని రిజర్వేషన్లు ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. కేసీఆర్ మోదీ తెలంగాణకు ఏం చేయలేదని ఆరోపించారు. సోయం బాపూరావును ఎంపీగా గెలిపిస్తే ఆదిలాబాద్ కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ఆదిలాబద్ పార్టమెంట్ సీటును ఏ పార్టీ కూడా ఇంత వరకు మహిళకు ఇవ్వలేదని ఫస్ట్ టైం సోనియా గాంధీ ఆత్రం సుగుణకు ఇచ్చారని ఆమెను భారీ మెజారిటీతోని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోను ఐదు గ్యారెంటీలు అమలు చేశామని తెలిపారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# కెసిఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్, బిజెపిల్లో దడ

మొదటిపేజీ తరువాయి..

వారి ప్రచారాన్ని నిషేధించలేదు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టింది. స్టేట్‌లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్, కేంద్రంలో ఐబీ రిపోర్టు ఎప్పటికప్పుడు ఇస్తున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంచి స్పందన వస్తుందని ఆ పార్టీలకు కంటగింపుగా మారింది. 2014లో బడా భాయ్ చేసిన మోసం, 2023లో చోటా భాయ్ చేసిన మోసాన్ని పూసగుచ్చినట్టు ప్రజలకు వివరిస్తుంటే.. తట్టుకోలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇది ఒక పన్నాగం అనేది పార్టీ స్థిరమైన అభిప్రాయం అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రకు జనస్పందన చూసిన తర్వాత రెండు పార్టీలకు నిద్ర పట్టడం లేదు. 8 -12 సీట్లు బీఆర్‌ఎస్‌కు వస్తున్నాయని సర్వేలు వస్తున్నాయి. మొన్నటి దాకా బీఆర్‌ఎస్‌ను ఒక్క సీటు కూడా గెలవనివ్వం అని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక ఇద్దరు కూడబలుక్కొని కేసీఆర్‌ను ప్రజల వద్దకు వెళ్లనీయకుండా ఆపడం అప్రజాస్వామిక చర్య. ప్రజలు దీనికి ఓటుతోనే సమాధానం చెప్తారని అనుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి ఇంకా చండాలంగా మాట్లాడారు. ఆ మాటలు మేం అనేందుకు సిగ్గు అనిపిస్తుంది. ఆయన మాటలపై ఫిర్యాదు చేస్తే.. గోడకు చెప్పుకున్నట్టే ఉంది కానీ ఈసీ నుంచి స్పందన లేదు. కానీ కేసీఆర్ పట్ల రాకెట్ వేగంతో స్పందించి నిషేధం విధించారు. మీది నిజంగా స్వయం ప్రతిపత్తి సంస్థ అయితే.. ఎందుకు మోదీ మీద చర్యల్లేవు. మోదీకి నోటీసులు ఇవ్వాలంటే ఎందుకు వణికి చచ్చిపోతున్నారు. నడ్డాకు ఎందుకు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి విషయంలో మీ గొంతు ఎందుకు పెగడలం లేదు..? 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారాన్ని నిషేధించొచ్చు కానీ కేసీఆర్ తయారు చేసిన సైన్యాన్ని మీరు అడ్డుకోలేరు అని

కేటీఆర్ తేల్చిచెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో, దేశంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, వారు తీసుకున్న నిర్ణయాలు దానికి అనుగుణంగా జరిగిన నియామకాలు, స్వయం ప్రతిపత్తి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ఆటాడిస్తున్నట్లు స్పష్టమవుతుంది. చివరకు ఎన్నికల కమిషన్ కూడా బీజేపీ కనుసన్నల్లో నడుస్తోంది. ఇందులో ఎలాంటి రెండో ఆలోచన, అభిప్రాయం తమకు లేదు. దేశంలో బీజేపీ వాళ్లు జాతులు, మతాల ఆధారంగా.. ప్రధాని, హోం మంత్రి మత వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన, విద్వేషాన్ని రెచ్చగొట్టేలా దారుణమైన వ్యాఖ్యలు చేసినా, ప్రత్యర్థ పార్టీలను బీజేపీ నాయకులు బండబూతులు తిడుతున్నా.. వాళ్ల బీజేపీ4ఇండియా అఫిషియల్ ట్విట్టర్ ముస్లింలపై విషం చిమ్ముతూ.. ప్రచారం చేస్తున్నా ఒక్క చర్య లేదు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు అని కేటీఆర్ తెలిపారు. ఇటీవలే మోదీ దారుణంగా మాట్లాడారు. ఈ దేశంలో ముస్లింలే ఎక్కువ పిల్లలు కంటారని, వేరే వారు అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు దోచి, పంచి పెడుతారని ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే దాదాపు 25 వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. కానీ కనీసం మోదీకి నోటీసు కూడా ఇవ్వలేదు. చర్యలు తీసుకోవడం లేదు. మోదీకి భయపడ్డ ఎన్నికల సంఘం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసులు జారీ చేశారు. మోదీ వ్యాఖ్యలపై నడ్డా జవాబు ఇవ్వాలని తలాతోక లేని నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో దేవుడిని, మతాన్ని ఇన్‌వాల్వ్ చేయడం నేరం. అమిత్ షా శ్రీరాముడి బొమ్మ పట్టుకుని ఎన్నికల ప్రచారం చేశారు. దీనిపై కూడా ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అయినా ఉలుకు పలుకు లేదు. బీజేపీ అభ్యర్థి అరుణ్ గోవిల్ గతంలో రామాయణం సిరీయల్‌లో రాముడి పాత్ర పోషించారు. ఆయన రాముడి ఫొటోతో ప్రచారం చేశారు. చర్య, నోటీసులు లేవు. బీజేపీ4 ఇండియా అఫిసియల్ ట్విట్టర్‌లో రాముడి ఫొటో పెట్టి మీ ఓటును బీజేపీకి వేయాలని ప్రేరేపిస్తున్నారు. మోదీ విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసినా, హోం శాఖ మంత్రి రాముడి ఫొటో పట్టుకుని ఓట్లు అడిగానా ఉలుకు పలుకు లేదు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, హిందూ ముస్లింలను విడదీసేలా బీజేపీ4ఇండియా దాడి చేసినా ఎన్నికల కమిషన్ మేల్కోవడం లేదన్నారు కేటీఆర్.

# మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

మొదటిపేజీ తరువాయి..

మద్దతుగా సిద్దిపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సిద్దిపేటను 45 ఏళ్ల నుంచి పాపాల భైరవుల్లా మామ, అల్లుడు (కేసీఆర్, హరీశ్‌రావు) పట్టిపీడిస్తున్నారని వ్యాఖ్యానించారు. వారి నుంచి ఈ



ప్రాంతానికి విముక్తి కల్పించడానికే వచ్చానని చెప్పారు. మెదక్ లోక్‌సభ స్థానం నుంచి అప్పట్లో ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీ ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. నెహ్రూ, ఇందిర వల్లే వేలాది పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని హెచ్చరించారు. వెంకట్రామిరెడ్డి వద్ద డబ్బులు ఎక్కువ ఉన్నాయనే మామ, అల్లుడు ఆయనకు టికెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా పని చేసిన సమయంలో వెంకట్రామిరెడ్డి వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టారని, నిజాం దగ్గర ఖాసీం రిజ్వీ ఎలాగో.. కేసీఆర్‌కు వెంకట్రామిరెడ్డి అలా అని వ్యాఖ్యానించారు. మెదక్ ఎంపీ అభ్యర్థిగా కరీంనగర్‌కు చెందిన వ్యక్తిని నిలబెట్టడం వెనక ఆంతర్యమేంటి? ఇక్కడ భారాసకు అభ్యర్థులు లేరా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో సభ పెడితే ఎవరూ రారేమోనని కొందరు నేతలు అనుమానం వ్యక్తం చేశారని, ఇక్కడి జన సంద్రాన్ని చూస్తుంటే.. నీలం మధుకు లక్ష మెజార్టీ పక్కా అనిపిస్తోందని రేవంత్ అన్నారు. మొదటిసారిగా గడీలను బద్దలు కొట్టే అవకాశం వచ్చిందనీ, సిద్దిపేట ప్రజల పౌరుషాన్ని చూశాక సంపూర్ణమైన నమ్మకం కలిగిందని వ్యాఖ్యానించారు. పదేళ్లలో ప్రధాని మోదీ తెలంగాణకు 'గాడిద గుడ్డు' ఇచ్చారని రేవంత్ ఎద్దేవా చేశారు. భారాస, భాజపా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. ముదిరాజ్ సామాజిక వర్గం వారికి మంత్రిపదవి ఇస్తానని హామీ ఇచ్చారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తానని పునరుద్ఘాటించారు. 'సిద్దిపేట శనీశ్వరరావును పాతాళానికి తొక్కే బాధ్యత నాది. ఆగస్టు 15న సిద్దిపేటకు స్వాతంత్య్రం రాబోతోంది. హరీశ్‌రావు ఆటలు.. పంద్రాగస్టు వరకే. రైతు రుణమాఫీ చేస్తా.. హరీశ్‌రావు రాజీనామా పత్రం సిద్ధంగా ఉంచుకో. హరీశ్ రాజీనామా చేశాక.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తా. రూ.2లక్షల రుణమాఫీ చెయ్యగానే సిద్దిపేటలో లక్ష మందితో భారీ సమావేశం పెడతా అని రేవంత్ తెలిపారు. సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆరునూరైనా మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలవాలని పిలుపు ఇచ్చారు. మొదటిసారిగా కేసీఆర్ గడీలను బద్దలు కొట్టే అవకాశం వచ్చిందని అన్నారు. గత 45 ఏళ్లుగా సిద్దిపేటను మామ, అల్లుడు పాపాల భైరవుల్లా పట్టి పీడిస్తున్నారని అన్నారు. మామా, అల్లుడి నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పించడానికి వచ్చామని అన్నారు.

# గుజరాత్ పెత్తనం.. తెలంగాణ ఆత్మగౌరవం

మొదటిపేజీ తరువాయి..

మూసాపేట, కూకట్‌పల్లిలలో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. ఆయా చోట్లా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 'ఈ సారి జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆషామాషీవి కావు. గతంలోకంటే భిన్నమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. 400 సీట్లు గెలవడం ద్వారా రిజర్వేషన్లను ఎత్తివేసి అదానీ, అంబానీల కు దేశాన్ని అమ్మాలని భాజపా కుట్ర చేస్తోంది.

ఊరూరా బీసీ, ఎస్సీ, ఎస్టీలను జాగృతం చేస్తున్నానని.. పగబట్టి నన్ను అత్యవసరంగా అరెస్టు చేయాలని దిల్లీలో కేసు పెట్టారు. ఒకవేళ నేను మాట్లాడింది తప్పయితే.. తెలంగాణకు చెందిన బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కిషన్‌రెడ్డిలు ఇక్కడి పోలీసు స్టేషన్లలో ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. దిల్లీ పోలీసులతో మనల్ని భయపెట్టాలని చూస్తున్నారు. భాజపా నేతల వద్ద ఈడీ, ఐటీ, సీబీఐ ఉండొచ్చు. కానీ, నా దగ్గర నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలున్నారు. 50 లక్షల మంది తెలంగాణ యువత ఉన్నారని అంటూ తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. మోదీ ప్రధానిగా కాకుండా గుజరాత్ వ్యక్తిగా తెలంగాణకు వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు.. మనల్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు.. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నారు.. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే.. మేంతెచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయడమేనా? తెలంగాణ ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలి.

# తెలంగాణలో భానుడి భగభగలు

మొదటిపేజీ తరువాయి..

ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నెల 6వ తేదీన కరీంనగర్, భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలోనూ భానుడి ఉగ్రరూపం చూపిస్తున్నాడు. దక్షిణ ఛత్తీస్ గఢ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. దక్షిణ కోస్తాలో శనివారం ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాయలసీమలో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు, తిరుపతిలో గురువారం వాతావరణ ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి వాతావరణం కొంచెం చల్లగా ఉండగా.. భారీ వర్షం పడింది. తిరుమల శ్రీవారి ఆలయం, నాలుగు మాడ వీధులు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉక్కబోతతో అల్లాడిన ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. అటు, ఈదురుగాలులతో వర్షం కురుస్తున్నందున పంటలకు నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో జనం వణికిపోతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. బుధవారం అత్యధికంగా నల్గొండ జిల్లా గూడపూర్‌లో 46.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో 47 డిగ్రీల మార్క్‌ను దాటే అవకాశం ఉందని వాతావరణ విభాగం అధికారులు హెచ్చరిస్తున్నారు. గురువారం నుంచి శనివారం వరకు దీర్ఘకాల వడగాలులు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు కొనసాగుతాయని హెచ్చరించింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడ వడగాలులు వీస్తాయని చెప్పింది. ఈ నెల 6న రాష్ట్రం నుంచి పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం..!

మొదటిపేజీ తరువాయి..

మోడీ మద్దతు పలికారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బీజేపీకి చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోడీ , అమిత్‌షా సహా బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్ఎల్ఏ రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) ఏర్పాటు చేసింది. కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం , ఆయనపై తాజాగా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేసింది.?

### నేటి రాత్రి 8 గంటల తర్వాత

# కేసీఆర్ బస్సు యాత్ర

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్.. పెద్దపల్లి జిల్లా రామగుండంలో రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడే బస చేయనున్నారు. శనివారం సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు. నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది. 10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్ధిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. కాగా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గానూ కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఏప్రిల్ 5న కేసీఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో పాటు, తమ పార్టీ నేతలను ఉద్దేశించి అభ్యంతర కరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఈసీ.. కేసీఆర్ నుంచి సైతం వివరణ సేకరించింది. తెలంగాణ మాండలికాన్ని స్థానిక అధికారులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. గులాబీ బాస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్ షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేసింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఈసీ అధికారులు కేసీఆర్ బస్సు యాత్ర వద్దకు చేరుకుని నోటీసులు అందించగా.. ఈసీ సూచన మేరకు బుధవారం రాత్రి 8 గంటల ముందుగానే కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలోని తన నివాసానికి వెళ్లిపోయారు. ఈసీ గడువు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత మళ్లీ బస్సు యాత్ర కొనసాగించనున్నారు.



## ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, 02 మే, వెలుతురు : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోగల కోహీర్ మండలం బిలాల్ పూర్ గ్రామంలో మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఆగస్టు 15 లోగ రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని, ఇందిరమ్మ పథకాలు అమలు చేస్తాం అని తెలిపారుటట్లు అభ్యర్థించారు. ఎన్నికల కోడ్ రావటం వల్ల కాంగ్రెస్ ఇచ్చిన కొన్ని హామీలు అమలు కాలేవని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేసి తీరుతుందని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ , బిజెపి నుంచి నాయకులు కాంగ్రెస్ లో చేరారు. వారికి మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ యంపి అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజ్‌గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి...

### ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి కూతురు మనీషా

**హస్తినాపురం వెలుతురు మే 02:** మల్కాజ్‌గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తన కూతురు మనీషా విస్తృతంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. హస్తినాపురం డివిజన్ శివ సాయి నగర్, అర్పిత ఎంక్లేవ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, విరాట్ నగర్ కాలనీ, సుభాష్ చంద్రబోస్ కాలనీ, దత్త నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిండి శశిధర్ రెడ్డి



తో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత నాలుగు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆమె తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, అరవింద్, షకీర్ ,మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

**వెలుతురు, గన్నేరువరం మే 02:** మాదాపూర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచ్ కుమ్మరి సంపత్, జిల్లా నాయకులు బోడ మాధవరెడ్డి, సంపత్ ఉదయ్,





మరియు 50 మంది టీ ఆర్ ఎస్ కార్యకర్తలు. వీరిని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని గుండ్లపల్లి స్టేజి నుండి మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు పనులు అతి త్వరలోనే పూర్తి చేసి మండలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు మార్గం మల్లేశం, బోడ రాజిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి రమేష్ అజయ్, పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ నాయకత్వంలో సిఎం రేవంత్ రెడ్డి సభకు కదిలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

**తూప్రాన్, మే 02, వెలుతురు:** మెదక్ పార్లమెంటు పరిధిలోని సిద్దిపేట లో గురువారం జరిగిన సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ రోడ్ కార్నర్ మీటింగ్ కు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతికృష్ణ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీగా తరలి వెళ్లారు. సిఎం సభలో



తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ లతో పాటు వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పల్లెర్ల రవీందర్ గుప్త, కోడిప్యాక నారాయణ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, రామునిగారీ శ్రీశైలంగౌడ్, కుమ్మరి రఘుపతి, భానాపురం రాజు, చింతల రవీందర్ రెడ్డి, నాయకులు రామునిగారీ చిన్న నాగరాజు గౌడ్, చిట్టిమిల్ల అనిల్ కుమార్, ఎం.డి ఉమర్, బోల్లు నాగులు, తిమ్మాపురం నర్సింలు, మామిండ్ల శ్రీనివాస్, డాక్టర్ అఫ్సర్, బుడ్డ భాగ్యరాజు, నేత మహేందర్ రెడ్డి, కొక్కొండ దీపక్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, మనోహరభాదు తాజా మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నాగులపల్లి మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, నాగులపల్లి వెంకట్ రెడ్డి, వెంగలి సత్యనారాయణ, కొక్కొండ శశిభూషణ్ రెడ్డి, స్టేషన్ సురేష్, అజయ్, వంశిరెడ్డి, ఆకుల శ్రీరాములు, నీల ప్రవీణ్ కుమార్ గుప్త, గంగము శ్రీనివాస్ గుప్త, దేవత శ్రవణ్ కుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.




## మల్లు రవి గెలుపుకై రంగంలోకి ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం

### రాహుల్ గాంధీని ప్రధానిచేయటమే ధ్యేయంగా శ్రమించాలంటున్న రాష్ట్ర అధ్యక్షులు

### నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలోని కార్మిక శక్తిని ఐక్యం చేసే దిశలో ఐఎన్టియుసి ఫెడరేషన్

### రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం ఆదేశాలతో ప్రచారవేగం పెంచిన జిల్లా కమిటీలు

### కాంగ్రెస్ చేపట్టిన శ్రమిక న్యాయంపై గ్రామ స్థాయిలో అవగాహన ..!

### ఈ ప్రాంతంలోని ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లతో అనుబంధం ఎక్కువ..!





**నాగర్ కర్నూల్ వెలుతురు మే 2, 2024:** మల్లు రవి గెలుపుకై రంగంలోకి దిగిన ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం రాహుల్ గాంధీని ప్రధానిచేయటమే ధ్యేయంగా శ్రమించాలంటు కార్మికులను బలోపేతం చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని మూడు జిల్లాల అధ్యక్షులను ఏడు నియోజకవర్గాల అధ్యక్షులను, మండల కమిటీ లను ఆదేశించారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలోని కార్మిక శక్తిని ఐక్యం చేసే దిశలో ఐఎన్టియుసి ఫెడరేషన్ ప్రచారవేగం పెంచింది. జిల్లా అధ్యక్షులు మరియు ఫెడరేషన్ కమిటీలు గ్రామస్థాయిలో కార్మి కుల కోసం కాంగ్రెస్ చేపట్టిన శ్రమిక న్యాయంపై అవగాహనా కల్పిస్తు దూసుకుపోతున్నారు. మూడు జిల్లాల నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఐఎన్టియుసి ఫెడరేషన్ కు మరియు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. ఈ ప్రాంతంలో యస్సి సామాజిక వర్గంలోని 59 కులాల ప్రజలు ఎస్టీ కులాల ముప్పైదిరెండు కులాల ప్రజలు మెజారిటీగా ఉండటంతో ఈ నియోజకవర్గాన్ని యస్సి పార్లమెంటరీ నియోజకవర్గంగా చేసిన విషయం విధితమే. ఈ ప్రాంతంలోని ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లతో అనుబంధం ఎక్కువ కావున ఇందిరమ్మ రాజ్యం కోసం వీరాభిమానులు ఎక్కువ ఉంటారు. అదేవిధంగా కార్మిక రంగఅభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలతో అనేకమంది లబ్దిదారులు సైతం ఎక్కువ మొత్తంలో ఉండటం వల్ల నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పై మొదటి నుండి అభిమానులు ఎక్కువ ఉన్నారనటంలో సందేహం లేదు. కావున కాంగ్రెస్ పార్టీ శ్రమిక న్యాయంపై వందశాతం కట్టుబడి ఉంటుందని ఈ విషయాన్ని గ్రామ స్థాయిలోని ప్రతి గడపకు చేరవేసేలా నాగర్ కర్నూల్ జిల్లా ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ అధ్యక్షులు మేరావత్ లక్ష్మన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి గద్వాల ఇంచార్జి బోరింగ్ శ్రీనివాస్ లను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి ఆదేశాలు జారీ చేశారు.

మల్లు రవి గెలుపును రాహుల్ గాంధీకి గిఫ్ట్ గా ఇచ్చే బాధ్యత సైతం మన ఫెడరేషన్ పై ఉందని కావున అన్ని నియోజకవర్గాల అధ్యక్షులు సైతం అడుగడుగునా చర్యలు చేపట్టాలని అన్నారు. కావున అన్ని రంగాల్లో ఉన్న కుల వృత్తి మరియు చేతివృత్తి కార్మికులతో ఐఎన్టియుసి ఫెడరేషన్ మమేకమై వారికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై గడప గడపకు అవగాహన కల్పించాలని సూచించారు.

అచ్చంపేట్‌లో చిక్కుడు వంశీ కృష్ణ ప్రభావం పెద్దఎత్తున ఉండటంతోపాటు కొల్లాపూర్‌లో జూపల్లి హవా, వనపర్తిలో మేఘా రెడ్డి దీటుగా ప్రచారం చెయ్యటం , నాగర్ కర్నూల్ లో రాజేష్ రెడ్డి, కల్వకుర్తిలో కాంగ్రెస్ ప్రభావంతో మల్లు రవి భారీ మెజారిటీ పొందెందుకు ఎక్కువ మొత్తంలో అవకాశం ఉందని అల్లంపూర్ మరియు గద్వాల నియోజకవర్గాల్లో ఉన్న మదాసి కురువల ఓట్లను ప్రభావితం చేయగలిగితే మల్లురవిని భారీ మెజారిటీ తో గెలిపించి రాహుల్ గాంధీకి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని బహుమతి గా ఇవ్వవచ్చని సమయంలేని కారణంతో మల్లు రవి అందరికి అందుబాటులో ఉండేఅవకాశం లేదు కావున అనుసంధాన కర్తలు గా ఉన్న మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, దారా భాస్కర్ లతో పాటు స్థానిక ఎమ్మెల్యేలను అనుసరిస్తూ భారీ మెజారిటీ తో గెలుపుకు కృషి చేయాలని ఆదేశించారు.

## మనమే నెంబర్ వన్...

### 1వ నెంబర్ బటన్ నొక్కి ఓటేయండి

### కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో మీకు తెలుసా?

### కార్యకర్తలకే తెలియని వ్యక్తికి ఓటేసి లాభమేంది?

### ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ కన్పించని బీఆర్ఎస్ అభ్యర్థి

### వాళ్లిద్దరూ రావులు... ఓట్లేస్తే మీకు ఏమీ రావు...

### ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండి..

### మీకోసం పోరాడే వాళ్లకు ఓటేయండి

### మంచిర్యాల చౌరస్తా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బండి సంజయ్ వ్యాఖ్యలు

**కరీంనగర్ వెలుతురు మే 02:** "ఈ ఎన్నికల్లో మనమే నెంబర్ వన్. బ్యాలెట్ పేపర్ లో కూడా 1వ స్థానం మనదే. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎండలను లెక్క చేయకుండా ప్రతి ఒక్కరూ, ఊరూవాడా కదిలి వచ్చి బ్యాలెట్ పేపర్ లోని 1వ నెంబర్ పక్కనున్న పువ్వు గుర్తుపై బటన్ నొక్కి ఓటేసి బంపర్ మెజారిటీతో గెలిపించండి"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల చరిత్రను బేరీజు వేసి మీకు ఎవరు మేలు చేస్తారో ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తనదైన శైలిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులపై సెటైర్లు వేశారు. "కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి రాజేందర్ రావు... బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ రావు. రాజేందర్ రావు ఎవరో కాంగ్రెస్ కార్యకర్తలకే తెలవదు. నాన్ లోకల్ వినోద్ రావు ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ ప్రజలకు కన్పించరు. ఈ ఇద్దరు రావులకు పొరపాటున ఓటేస్తే.... మీకు ఏమీ రావు....రావు"అని అన్నారు.

దేశమంతా నరేంద్రమోదీ గాలి వీస్తుంటే అక్కసుతో సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తే రిజర్వేషన్లపై పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేయడం దుర్మార్గమన్నారు. గురువారం రోజున ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తాలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు వచ్చారు. ఈ సందరబంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి సంజయ్ ప్రసంగించారు. ముఖ్యాంశాలు..

శ్రీరాముడి అక్షింతలను కూడా కించపర్చే స్థాయికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు దిగజారారు. అయోధ్య బాలరాముడి ప్రాణ



ప్రతిష్ట విషయాన్ని ప్రజలు మర్చిపోవాలని మోదీపై ఆ పార్టీల నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నరేంద్రమోదీ చేసిన పాపమేంది? 140 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ అందించి ప్రాణాలు కాపాడినందుకు తిడుతున్నారా? 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం అందిస్తున్నందుకు తిడుతున్నారా? 30 కోట్ల టాయిలెట్లు కట్టించినందుకు తిడుతున్నారా? 11 కోట్లకుపైగా గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించినందుకు తిడుతున్నారా? దేశాన్ని సురక్షితంగా ఉంచుతున్నందుకు తిడుతున్నారా?

కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ఆ పార్టీ కార్యకర్తలకే తెలియదు. మరి ప్రజలు ఆయనకు ఎట్లా ఓటేస్తారు? బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ ప్రజలను కలిసిన దాఖలాల్లేవు. ఎన్నడూ ప్రజల పక్షాన పోరాడిన దాఖలాల్లేవు.

ఇదే మంచిర్యాల చౌరస్తాలో ప్రజల పక్షాన కొట్లాడిన. కోర్టు చౌరస్తా, రాంపూర్ చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా, కమాన్ చౌరస్తా సహా కరీంనగర్ లో మీ పక్షాన పోరాడిన. తెలంగాణ ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉన్నా. వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. నేను మీ కోసం కొట్లాడి గత 5 ఏళ్లలో 7 సార్లు జైలుకు పోయిన. కేసీఆర్ హయాంలో ప్రజల పక్షాన కొట్లాడితే 109 కేసులు నాపై పెట్టి వేధించారు. జైలుకు పంపారు. మూడేళ్ల నరకం చూపారు. మా కార్యకర్తల కాళ్లు, తలకాయలు పగలకొట్టారు. అయినా భయపడలే. మీ కోసం అన్నీ భరించిన.

నేనడుగుతున్నా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు మీకోసం ఎన్నిసార్లు కొట్లాడారు? ఎన్ని కేసులను ఎదుర్కొన్నారు. ఎన్నిసార్లు



జైలుకు పోయారు? అసలు ఎన్నడైనా ఆ అభ్యర్థులు మిమ్ముల్ని కలిసి మీ కష్టాలను పంచుకున్నారా? కనీసం ఎన్నడైనా మిమ్ముల్ని పలకరించారా? పోలీసులు వస్తేనే 5 కి.మీల దూరం పారిపోయే నేతలు కాంగ్రెస్ నేతలు. జైలు పేరు వింటేనే భయపడి పారిపోయేటోళ్లు మీకోసం ఏం చేస్తారు?

అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలనెలా రూ.2500లు ఎందుకు ఇవ్వలేదు? రైతులకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వలేదు? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఎందుకివ్వలేదు? వృద్దులకు నెలనెలా రూ.4 వేల పెన్షన్ ఇస్తానని ఎందుకు మోసం చేశారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానని మోసం చేశారు. ఇవన్నీ ఎందుకు అమలు చేయడం లేదని నేను మీ కోసం ప్రశ్నిస్తుంటే... నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కైనయ్.

## బీజేపీ హటావో ఓబీసీ బచావో

### కిషన్ రెడ్డి బీసీ వ్యతిరేకి

### మేకపోతుల నరేందర్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు మే 02:** వచ్చే పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ ని ఓడించి దేశాన్ని కాపాడాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరగాని క్రాంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు గత పార్లమెంట్ ఉబయ సమావేశాల్లో కులగణన చేయమని చేసే ప్రసక్తి లేదని కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి హెూదాలో కిషనరెడ్డి పార్లమెంట్ లో ప్రకటించి బీసీల వ్యతిరేకిగా మారడని ఆయన అన్నారు మల్కాజ్ గిరిలో ఈటల రాజేందర్ గారిని భువనగిరి లో బూర నర్సయ్య గారిని, కరీంనగర్ నగర్ లో బండి సంజయ్ ని, నిజామాబాద్ ధర్మపురి అరవింద్ ను,మెదక్ రఘు నందన్ ను ఓడించేందుకు కిషన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గా ఉన్న బండి సంజయ్ ని తొలగించి కిషన్ రెడ్డి బీజేపీ అధ్యక్ష పదవిని బీసీ ల నుంచి గుంజుకున్నాడని ఆయన ఆవేదన చెందారు ఈ ఎన్నికల్లో కిషన్ రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలని ఆయన బీసీలకు పిలుపునిచ్చారు , బీసీ కులగణన సాధన కోసం రాహుల్ గాంధీ దేశమంతా పర్యటిస్తున్నారని కేంద్రం లో కాంగ్రెస్ వస్తే బీసీ కులగణన అతి సులభమౌతుందని నరేందర్ గౌడ్ అన్నారు బీసీ కులగణన





రాహుల్ గాంధీ జీవిత లక్ష్యం అని ఆయన అన్నారు సికింద్రాబాద్ ఎంపీగా దానం నాగేందర్ ను గెలిపించాలని దానం నాగేందర్ గారు బీసీలకు పెద్దన్న అని పేర్కొన్నారు దేశ వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం బీసీ సమాజానికి ఎంతో అవసరమని ఆయన బీసీలకు పిలుపునిచ్చారు.

మోడీ గారి పదేండ్ల పరిపాలనలో బీసీ లకు ఒరిగిందేమి లేదని ఆయన అన్నారు పైగా దేశ వ్యాప్త సమగ్ర కులగణన అడ్డుకున్నది మోడీనేనని ఆయన దుయ్యబట్టారు ఈ కార్యక్రమం లో బీసీ యునైటెడ్ ఫ్రంట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలూరి రామకృష్ణ బీసీ న్యాయవాదుల ఫోరం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ జై గౌడ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మాలి సత్యం గౌడ్ పీసీసీ గీత సెల్ ఉపాధ్యక్షురాలు రేవతి గౌడ్ బీసీ మహిళా జేఏసీ చైర్ పర్సన్ జయంతి గౌడ్ ఆల్ ఇండియా యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ వ్యవస్థాపక అధ్యక్షులు బెక్కం వెంకట్ తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షులు మురళీకృష్ణ ఓయూ జెఏసి అధ్యక్షులు నగరి ప్రవీణ్ పటేల్ గిరగాని బిక్షపతి ఎర్ర శ్రీహరి నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఫ్లాగ్ మార్చ్

### జహీరాబాద్ డిఎస్పీ కె. రామ్మోహన్ రెడ్డి

**జహీరాబాద్, 02 మే, వెలుతురు :** ఎన్నికల్లో ఎటువంటి వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకొవాలని డీఎస్పీ కె.రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గం పరిధిలోగల ఝరాసంగం మండలంలో ఎల్గోయి గ్రామంలో డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ద

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు ఎటు వంటి




ప్రలోభాలకు తావులేకుండా ఓటుహక్కును వినియోగించు కోవాలని కోరారు.

గ్రామాల్లో వివాదాలు, గొడవలు సృష్టించేందుకు యత్నిస్తే ఉక్కుపాదంతో అణచి వేస్తామన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ సీఐ ఆర్. రవి, జహీరాబాద్ రూరల్ సి ఐ నయీమోద్దీన్ , ఝరాసంగం ఎస్ఐ రాజేందర్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, చీరాగ్ పల్లి ఎస్ ఐ నరేష్, కోహీర్ ఎస్ఐ కృష్ణ , రాయికోడ్ ఎస్సైలు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## విద్వేష రాజకీయాలు సరికాదు!

అన్ని పార్టీలది ఒకటే దారి. ఎన్నికల్లో ఓట్లు సంపాదించడం కోసం ఎదుటి పార్టీలపై బురదజల్లడం. లేని ఆరోపణలు చేయడం. విద్వేష ప్రసంగాలు చేయడం. ఈ కారణంగానే కెసిఆర్‌పై ఎన్నికల సంఘం 48 గంటల ప్రచార నిషేధం విధించింది. నిజానికి విద్వేష ప్రసంగాలు చేసే నాయకుడు ఎవరైనా నిషేధం విధించాలి. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు, ప్రజలకు ఏం చేయబోతున్నమో చెప్పాలే తప్ప..విద్వేష, అనవసర అపోహలు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదు. ఇందులో రాజ్యాంగ సవరణ, రిజర్వేషన్ల రద్దు, వారసత్వ హక్కులపై పన్ను,ఎపిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి ఎన్నో అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇవన్నీ కూడా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, ఎదుటి పక్షాన్ని ఇరకాటంలో పెట్టడానికి మాత్రమే పనికి వస్తాయి. ఇవేవీ అంత సులువుగా కార్యరూపం దాల్చే అంశాలు కావు. నిజానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యా కూడా ప్రచారంలో ప్రస్తావనకు రావడం లేదు. ప్రజల సమస్యలను విడిచి రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా ఎన్నికల ఎజెండాను సెట్ చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలి. ఇకపోతే కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే బుజ్జగింపు రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. ఇలా చేసే దేశ విభజన జరిగిందన్న విషయాన్ని మరచి పోరాదు. ఏ వర్గాన్నయినా మచ్చిక చేసుకునే క్రమంలో భ్రమలు కల్పించే ప్రయత్నాలు ఎవరు చేసినా నేరంగానే చూడాలి. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. విభజన జరిగింది. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తిచూపాల్సిందే. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతిలో భాగంగా చూడాలి. బిసిలు, నిమ్న కులాలను కూడా జనజీవన స్రవంతిలి కలిసి పోయేలా చూడాలే తప్ప వారిని వేరుగా చేసి చూసే రాజకీయాలను తిప్పికొట్టాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో రాజకీయాలు చేయడం మానాలి. పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలు, ప్రకటనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే విపరీత పరిణామాలు రావచ్చు. భారతదేశంలో మాత్రమే ప్రజలంతా కలసిమెలసి జీవించే విధంగా ముందుకు సాగుతున్నారు.ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. భాజపా వ్యతిరేక గళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. ఎంతసేపు ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మ గా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని దుయ్యబడుతున్న తీరు సరికాదు. సమస్యలపై నిలదీయాల్సిన పార్టీలు, లేదా నేతలు రాజకీయ స్వలాభం కోసం బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మానుకోవాలి. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణిని విడనాడాలి. హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండిం చడంలో నాలుకలు మడతపడేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో ఆయా పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది.

ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా ఉండాల్సిందే. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహి స్తోందని.. గత తొమ్మిళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇవన్నీ పక్కన పెట్టి దేశంలో లేని సమస్యలను ఎజెండాగా చేసి ప్రచారం చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ జాడ్యం నుంచి బయటపడాలి. ప్రజలకు తాయిలాలు ప్రకటించడం, భావోద్వేగాలు రెచ్చగొట్టడం పక్కన పెట్టాలి. కేవలం ప్రజా సమస్యలు, దేశ సమస్యలు ఎజెండాగా ఎన్నికల్లో ప్రచారం చేయాలి. అప్పుడే వశ్వసనీయత ఉంటుంది. అందుకు అన్ని పార్టీలు ముందుకు రావాలి. భావోద్వేగాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు బిజెపి కావచ్చు,కాంగ్రెస్ కావచ్చు.. ఇతర పార్టీలు కావచ్చు.. చేయరాదు. ఇలాంటి వాటిని ఇసి తీవ్రంగానే పరిగణించాలి. అలాంటి వారిని కెసిఆర్ లాగా ప్రచారానికి దూరం చేయాలి.

# ఉద్యోగుల జీవితాలతో చెలగాటం

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ ప్రభుత్వోద్యోగులు ఉద్యమం దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోని మొద్దు నిద్రలో ప్రభుత్వాలు ఉన్నాయి. ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు పెన్షన్లు తీసుకుంటున్న పాలకులు ఉద్యోగులను మాత్రం రోడ్డున పడేశారు. దీనిపై ఈ ఎన్నికల్లో ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్ రాజకీయ నాయకులకు ఎందుకన్న ఆలోచన చేయాలి. దీనిపై నేతలను నిలదీయాలి. ఈ సమస్యకు పరిష్కారం కనుగొని ఉంటే బాగుండేది. ఇందులో టీచర్లు కూడా ఉన్నారు. దేశానికి దిశానిర్దేశం చేస్తున్న టీచర్లకు మన్నశ్శాంతి లేకుండా పాఠాలు చెప్పడం సాధ్యమా అన్నది ఆలోచన చేయాలి. 2004 జవవరి 1 నుంచి నూతన పెన్షన్ పథకం పేరుతో సిపిఎస్‌ను అమల్లోకి తెచ్చింది. అనంతరం యుపిఎ-1 సర్కారు పిఎఫ్‌ఆర్‌డిఎకి చట్టబద్ధత కల్పించారు. ప్రజాప్రతినిధులకు పెన్షన్లు, సౌకర్యాలు కల్పించుకుంటున్న దశలోఉద్యోగులు పట్ల నిర్దయగా వ్యవహరించడం ఎంతవరకు సమంజమో ఆలోచన చేయడం లేదు. సిపిఎస్ రద్దు కోరుతూ అఖిల భారత స్థాయిలో ఇప్పటికే తీవ్రస్థాయిలో సమ్మెలు జరిగాయి. సిపిఎస్ పరిధిలో దేశ వ్యాప్తంగా 56 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో ఐక్య ఉద్యమాలు జోరందుకున్నాయి. వివిధ స్థాయిల్లో ధర్నాలు, సదస్సులు, చలో అసెంబ్లీ తదితర రూపాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు తమ భవిష్యత్తుపై ప్రభుత్వాన్ని నిలదీస్తు న్నాయి. ఉద్యోగులు రిటైరయ్యాక గౌరవ ప్రదంగా కనీస జీవనం సాగించడానికి ప్రభుత్వాలు పూచీ పడటం కనీస ధర్మం. సుప్రీం కోర్టు సైతం అదే చెప్పింది. పెన్షన్ అనేది సామాజిక భద్రతాంశం. ఖజానాకు భారం అన్న పేరుతో దాన్ని ప్రభుత్వాలు వదిలించు కోవాలను కోవడం సరికాదు. ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా కేంద్రం గ్రాట్యుటి ఉత్తర్వులిచ్చింది. ఎపి సైతం గ్రాట్యుటి, కుటుంబ పెన్షన్‌కు అవకాశం కల్పించినా ఉద్యోగులు దాచుకున్న మొత్తాన్నీ తిరిగి ఇవ్వాలని మెలిక పెట్టింది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు ఐక్య ఉద్యమాలు నిర్మించినప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇరు రాజధానుల్లో వరుసగా నిరసన ప్రదర్శనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం తప్ప చేసిందేమీ లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోరాటాలు అణచివేయడం తప్ప సమ్మెలను పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. వీంతా బలమైన ఐక్యసంఘటనలుగా ఏర్పడి పోరాడుతూనే ఉన్నారు. సిపిఎస్




అమల్లోకొచ్చి దశాబ్దంన్నర కావస్తోంది. ప్రస్తుతం ఎపిలో అధికార, ప్రతిపక్షాలుగా ఉన్న టిడిపి, వైసిపిలు దానికి అనుకూలంగా నిలిచాయి. 2004 సెప్టెంబర్ నుంచే ఆంధప్రదేశ్‌లో వైఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తెచ్చి మరీ సిపిఎస్‌ను అమల్లో పెట్టింది. వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, త్రిపుర, బెంగాల్‌లో మాత్రమే అప్పుడు సిపిఎస్ అమలు కాలేదు. సిపిఎస్ అనేది ఉద్యోగులకు ఏ మాత్రం భరోసా లేని గందరగోళ వ్యవహారం. ఉద్యోగుల జీతాల్లో నెలకు పదిశాతం మినహాయించుకొని అంతే మొత్తంలో ప్రభుత్వం తన వాటాను జత చేస్తుంది. వాటితో ఉద్యోగులు రిటైరయ్యాక పెన్షన్ ఇస్తారు. పెన్షన్ ఎంత వస్తుందో తెలీదు. కనీస సమాచారం ఇచ్చే కార్యాలయం రాష్ట్రంలో లేదు. పైపెచ్చు సిపిఎస్ నిధులను షేర్ మార్కెట్‌లో పెడతారని సమచారం.

ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఏ క్షణం షేర్ మార్కెట్ పుంజుకుంటుందో ఏ క్షణం కుప్పకూలుతుందో తెలీదు. రిటైరయ్యాక ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తీసుకోవాలంటే 30 శాతం ఆదాయపన్ను కట్టాలనడం మరీ దారుణం. సిపిఎస్ పర్యవసానాలు ఇంత ఘోరంగా ఉన్నందునే ఉద్యోగుల్లో అంతకంతకూ ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే.

# ఆర్థిక వ్యవస్థపై కార్పోరేట్ ప్రభావం

పాలకుల తీరు కారణంగా దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. నోట్ల రద్దు మొదలుకుని జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యో గాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5శాతం మేర నిరుద్యో గం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు.

ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. పెట్టుబడుల వృద్ధి రేటు తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు.ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి.సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ



పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి.

# రాజధాని లేకుండా పదేళ్లు పాలన

మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. గత ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. ఎన్నికల ప్రచారంలో జగన్‌కు ఇది పెద్ద మైనస్ కాబోతున్నది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. ఇప్పుడు తెలుగుదేశం కూటమికి ఇది కలసి వచ్చే అవకాశంగా ఉంది. రాజధాని ప్రాంతాలతో పాటు, ఎపిలోనూ ఇప్పుడు రాజధానిపై చర్చ సాగుతోంది. ఈ అంశం ఎన్నికల్లో ప్రధాన చర్చగా మారింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో విచిత్ర పరిస్థితి నెలకొంది. పాలనాకేంద్రం అన్నది లేకుండా పోయింది. ఇక ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేదు. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. రాజధాని అంటూ ఒకటి లేకుండా చేసి..అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ సిఎ వైఎస్ జగన్ ప్రతిపాదనను మంత్రులు, అధికారులు తానా అంటే తందానాలాగా ప్రచారం చేపట్టారు.



విశాఖ రాజధాని అన్న సిఎం జగన్ దానిని కూడా సాకారం చేయలేకపోయారు. రాజధాని, పాలనాకేంద్రాలపై ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలతో ఏం జరుగుతుందో ప్రజలకు తెలియకుండా పోయింది. లేదు. ఓ వ్యూహం ప్రకారం ప్రజలకు, పాలకులకు మధ్య సంబధాలు లేకుండా చేశారు. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తెలుసుకునే పరిస్థితి లేకుండా చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించే పరిస్థితి లేదు. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండదరన్న ఆరోపణలుఉన్నాయి. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో నేతలు లేరు. వారు

చెప్పిందే వేదంలాగా..తాము పట్టిన కుందేటికి మూడు రాజధానులు అన్న చందంగా పాలన సాగించారు. అందుకే అక్కడ ఆందోళనలు కొనసాగాయి. అయినా ప్రభుత్వం చలించలేదు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి పాలనా వ్యవహారాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేసారు. జగన్ ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియదు. నిరంకుశ పాలన సాగుతున్నా ప్రశ్నించేవారు లేకుండా పోయారు. అలాగే ప్రశ్నించే వారిని ద్రోహులుగా చిత్రీకరించారు. ఇక అమరావతికి సంబంధించి ...రాజధానిగా అమరావతినే కొనసాగించాలని, మూడు రాజధానుల నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నాలుగేళ్లుగా సాగిస్తున్న ఉద్యమం లో పోలీసుల కేసులు పెరిగాయి. పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడ ఫలించింది. నిరసనకారులపై అనేక కేసులు నమోదయ్యాయి.

వీరిలో చాలామందిని వివిధ జైళ్లకు తరలించారు. కొందరు బెయిలుపై విడుదలయ్యారు. వారంతా టిడిపి సానుభూతిపరులన్న ముద్రలు వేసి జగన్ ప్రభుత్వం చోద్యం చూస్తోంది. శాంతిభద్రతలకు ఆటంకం కలిగించినందు వల్లనే కేసులు పెట్టామని పోలీసులు తప్పించు కుంటున్నారు.అమరావతిలో నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో వాటిని నియంత్రించేందుకు పోలీసులు పలు రకాలుగా ఆంక్షలు విధించారు. సెక్షన్ 144, సెక్షన్ 30 కూడా అమల్లో కి తీసుకొచ్చారు. ఈ కారణంగా అనేకమంది రైతులు ఉల్లంఘనల కేసులను ఎదుర్కొంటున్నారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. వారిలో అత్యధికులు మందడం, తుళ్లూరు గ్రామాలవారే కావడం గమనార్హం. భూములు ఇచ్చిన పాపానికి వారు కేసులతో సతమతమయ్యారు. ఇప్పుడు ఎన్నికల్లో అమరావతి కూడా ప్రధాన పాత్ర పోషించబోతోంది. అమరావతి కోసం భూములు ఇవ్వాలని అడిగినప్పుడు చాలా సందేహించిన రైతులు చివరకు బలవంతంగా అయినా.. రాజధాని కావాలన్న సంకల్పంతో ...ఎపికి మేలు జరుగుతుందని భావించి ముందుకొచ్చారు. అయినా, ఇప్పుడు మళ్లీ ఈ భూములు ఏంచేస్తారో స్పష్టత లేకుండా రాజధాని అంవాన్ని మూలన పడేశారు. ఐదేళ్ల కాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది తేలనుంది. ఎన్నికల్లో టిడిపి కూటమి అమరావతిని కూడా ప్రధాన అజెండాగా మార్చుకుంది.

# ఎండవేడిమితో అప్రమత్తం

జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకు చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండు తున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం



ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి.

ముమ్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. గత నాలుగు రోజులుగా సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుం డడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

## పెరిగిన పోలింగ్ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక**

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు న్యూస్):**
వేసవి తీవ్రత, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువగా నమోదు కావడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని, వివిధ వర్గాల వారి అభ్యర్థన మేరకు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ సందర్భంగా పెంచిన సమయం అందుబాటులో ఉంటుందని సూచించారు. వాస్తవానికి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండగా, ఈసారి మాత్రం ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని భారత ఎన్నికల సంఘం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెంచిందని కలెక్టర్ తెలిపారు.



పోలింగ్ సమయం పెంపు వల్ల ఉద్యోగులు, వ్యాపారస్తులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరింత వెసులుబాటు లభించిందని అన్నారు. పెంచిన పోలింగ్ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

**పట్టణ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్**

**తుర్కయంజాల్, వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ అన్నారు. 21వ వార్డులో చామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్, చైర్ పర్సన్ అనురాధ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల, కులాల అభివృద్ధికి కృషి చేస్తుందని వంద రోజులలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేశామని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో



మల్రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం ఏ విధంగా కృషి చేశామో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అదే విధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. రెండు చోట్ల పట్నం, భువనగిరిలో గెలిస్తే నియోజకవర్గానికి ఎక్కువ నిధులు తెచ్చుకొని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని కాబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొక్క రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వి.స్వామి గౌడ్,గుండా శ్రీశైలం,కొత్తకుర్మ కుమార్, భాస్కర్ రావు, వాసు,దుగ్గని శామల,చెక్క కిషన్, నిరంజన్ రెడ్డి, ఎరుకలి రవి, వెంకట్, వస్పరి రమేష్, పరమేష్ మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

**రాజస్థాన్ రాజ్యసభ సభ్యుడు నారాయణస్వామిని, బిజెపి చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి కే ఎస్.రత్నం...**

**మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు బి. గాలయ్య,చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ సింగాపురం రమేష్,నవాబ్ పేట్ మండల ఇంచార్జి రామకృష్ణ రెడ్డి...**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజస్థాన్ రాజ్యసభ సభ్యుడు నారాయణస్వామిని,బిజెపి చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి కే ఎస్.రత్నంని మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ ఎస్సీ మోర్చ



అధ్యక్షులు బి. గాలయ్య,చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ సింగాపురం రమేష్, నవాబ్ పేట్ మండల ఇంచార్జి రామకృష్ణ రెడ్డి, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారు చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం బీజేపీ చేస్తున్న ప్రచారానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తూ ముందుకు సాగాలని తెలిపారు.

## రంజిత్ రెడ్డికి మహిళల మద్దతు..

**కాంగ్రెస్‌కే ఓటు వేస్తామని వెంకటేష్ గౌడ్‌కి హామీ..**

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేస్తామని ఆల్విన్ కాలనీ డివిజన్ కి చెందిన మహిళ నాయకురాళ్ళు మద్దతు తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీకి చెందిన మహిళా నాయకురాళ్లు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వారి మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఇస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని కార్పొరేటర్ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, పుట్టం దేవి, వల్ల రమణ, పర్వీన్, సరిత, యోగేశ్వరి శోభ, సరస్వతి, సునీత, లావణ్య, అనూష, పద్మ, విజయ, లలిత, అఖిల తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్‌గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం..

**శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ..**

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్ కాలనీ మరియు పలు కాలనీలలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఇంటిటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని ఈ సారి కూడా బి ఆర్ ఎస్ పార్టీ గెలవడం ఖాయం అన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉన్న



బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## బీసీ రిజర్వేషన్ల ఎత్తివేసేందుకు భాజపా కుట్ర

**ఈనెల 5న హైదరాబాదులో బీసీల రాజకీయ మేధో మదన సదస్సు**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్ మే 2(వెలుతురు న్యూస్):**
ఓబీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని అందులో భాగంగానే అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించి బీసీలకు కల్పించలేదని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కల్పించకుండా, మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోట కల్పించకుండా చేయడమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం బీసీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రస్తుతం జరిగే లోక్ సభ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొంటున్న బిజెపి అగ్ర నేతలు మోదీ, అమిత్ షా, నడ్డాలు అరవై శాతం జనాభా ఉన్న ఒబీసీలకు భరోసా ఎందుకు కల్పించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు.

కులగనన చేయాలని బీసీలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్న బీసీ కులగలను అంశాన్ని కనుమరుగు చేయడానికి కుట్ర చేస్తున్నారని సామాజిక రిజర్వేషన్లను పొమ్మనకుండా భాజాప ప్రభుత్వం పొగ పెడుతుందని జాజుల ఫైర్ అయ్యారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకూర్మ బీసీ నాయకులు వరికుప్పల మధు మహేష్ మీరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు

**బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి**

**- మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

**మల్కాజ్గిరి,వెలుతురు:**
పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున అదనంగా, బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి మల్కాజిగిరి జిల్లాలో మొదటి రాండమైజేషన్ లో 3029 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరగగా, నామినేషన్ల ప్రక్రియ అనంతరం 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున అదనంగా బ్యాలెట్ యూనిట్లు యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్ ,మల్కాజ్గిరి, కుకట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు యంత్రాలను కేటాయించడం



జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 బ్యాలెట్ యూనిట్లు, కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 బ్యాలెట్ యూనిట్లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు740 బ్యాలెట్ యూనిట్లు, కుకట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 బ్యాలెట్ యూనిట్లు, , ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 బ్యాలెట్ యూనిట్లు, మొత్తం 3029 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి దేశెట్టి పాటిల్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరికలు

**జహీరాబాద్, 02 మే, వెలుతురు:**
పార్లమెంట్ నియోజకవర్గల పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం సుమారు 11 వెయ్యిల కోట్లకు పైగా నిదులు మంజూరు చేయించి, ఏడాదికి 5 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులను క్రమం తప్పకుండా 7 అసెంబ్లీ నియోజకవర్గలకు సమాన స్థాయిలో పంపిణీ చేసి అభివృద్ధి పనులకు తోడ్పాటు అందించి గతంలో ఎప్పుడు లేనివిధంగా ఒక ఎంపీగా ప్రత్యక్షంగా ఇన్ని వెయ్యిల కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయించిన ఘనత పార్లమెంట్ సభ్యుడు, జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ కె దక్కుతుందని గుంజేటి ఎంపిటిసి, బీజేపీ నాయకులు దేశెట్టి పాటిల్ తెలిపారు. బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా శాసనసభ కేంద్రమైన పట్టణంలోని మహీంద్రా కాలనిలో గల ఎంపిటిసి దేశెట్టి పాటిల్ వ్యక్తిగత కార్యాలయంలో జహీరాబాద్ మండలంలోని బుచ్చినెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీలకు చెందిన పలువురు గుంజేటి ఎంపిటిసి, జిల్లా బీజేపీ నాయకులు దేశెట్టి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దేశెట్టి పాటిల్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ముడవసారి విజయం సాధిస్తే జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందడం ఖాయం అని, బిబి పాటిల్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ యువకులు,




పెద్దలు పెద్ద ఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధికార ప్రతినిధి మదుపతి విరేశ్, గోపన్ పల్లి రవికాంత్, శ్రీకర్ మడివాల, కంటన్ రమేష్, కంతాన్ శ్రీనాథ్, ఖాసింపూర్ నర్సింలు, శంభుని శ్రీనివాస్, శంభుని జగదీష్, శంభుని నర్సింలు, తర్లపల్లి రవికుమార్, వడ్ల శివరాజ్, కె నర్సింలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన ఎల్వర్తి గ్రామ మహిళలు

### శంకర్‌పల్లి మండలం బీజేపీ మహిళా అధ్యక్షురాలు గాయత్రి ఆధ్వర్యంలో చేరికలు

**శంకర్‌పల్లి మే 02(వెలుతురు):** గురువారం రోజు శంకర్ పల్లి మండలం ఎల్వర్తి గ్రామంలో పలువురు మహిళలు బిజెపి శంకర్పల్లి మహిళా మండల అధ్యక్షురాలు గాయత్రి ఆధ్వర్యంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో కానీ రాష్ట్రంలో కానీ అందరూ మోడీ పాలన నచ్చి బీజేపీ లో చేరుతున్నారు అని మోడీ పాలనలో దేశం అన్ని రంగాలలో ముందుకు సాగుతుంది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె బిజెపిలో చేరిన మహిళలతో కలిసి ఎల్వర్తి గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ మార్పును సహించబోం

### -జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెంటయ్య

**కొల్చారం, 2 మే 2024 (వెలుతురు న్యూస్):** భారతదేశంలో కొనసాగుతున్న అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కవచంలా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చితే సహించబోమని జాతీయ మాల మహానాడు ప్రచార కార్యదర్శి ఆకుల



పెంటయ్య, జిల్లా అధ్యక్షుడు సంజీవ అన్నారు.

మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద గురువారం జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య జిల్లా అధ్యక్షుడు సంజీవల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులు 400 ఎంపీ సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అంటున్నారని, అలా మారిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతుంది కావున రాజ్యాంగం మార్పును సహించబోమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, జిల్లా అధ్యక్షులు సంజీవ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దాడి నరేష్, ఉపాధ్యక్షుడు తాళ్ల ఆనంద్, నర్సాపూర్ అధ్యక్షుడు గోవు యాదగిరి, కేశవులు, లక్ష్మణ్, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**కొల్చారం, 2 మే 2024 (వెలుతురు న్యూస్):** ఎండ వేడిమి తాళలేక వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం మండల కేంద్రమైన కొల్చారంలో చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల ప్రకారం కొల్చారం గ్రామానికి చెందిన కుమ్మరి శాఖయ్య (ఏడుకొండలు) మామిడి టంకర వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. కాగా గత రెండు మూడు రోజులుగా మామిడి చెట్లు గుత్తకు తీసుకుందామని ఎండలో పలు గ్రామాలు తిరిగాడు. రోజువారీ లాగే గురువారం కూడా మండలంలోని రంగంపేట, కోనాపూర్ వైపు వెళ్లి తిరిగి వస్తుండగా బాగా దాహం వేసి రంగంపేట లోని ఒక శీతల పానీయాలు అమ్మే బండి దగ్గర ఆగి ఒక గ్లాసు నిమ్మరసం అడిగి తాగిన వెంటనే నీరసపడిపోయాడు. వెంబడి ఉన్నవారు వెంటనే గమనించి ఆసుపత్రికి తరలించినా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మరణించాడు. బాధితుని కొడుకు వీరేష్ దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### - నాయకులు మల్లికార్జున్

**జహీరాబాద్, 02 మే, వెలుతురు :** 2009 ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన సురేష్ షెట్కార్ పార్లమెంట్ నియోజకవర్గలను సమూలంగా అభివృద్ధి చేశారు. జహీరాబాద్ నుంచి హైదరాబాద్ కు రోజువారీగా వ్యాపారాలు, పనులు, ఉన్నత విద్య కోసం వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ బస్సుల కొరత కారణంగా అనేక ఇబ్బందులను దృష్టిలో



పెట్టుకొని 2012 సంవత్సరంలో అప్పటి కేంద్ర రైల్వేమంత్రి అయిన మునియప్పన్ గారితో ప్రత్యేక విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ నుంచి వయ జహీరాబాద్ మీదుగా బీదర్ వరకు ఇంటర్ సిటీ ట్రైన్ ను తెచ్చి ప్రయాణికుల ఇబ్బందులను దూరం చేసిన ఘనత సురేష్ షెట్కార్‌దే అని జహీరాబాద్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బౌగి మల్లికార్జున్ తెలిపారు. గురువారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణంలోని 16 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్‌కు మద్దతుగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కార్ గెలిపించాలని ఓటర్లతో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సినియర్ నాయకులు మల్లిఖార్జున్ బౌగి మాట్లాడుతూ ఎంపీగా షెట్కార్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అని అన్నారు.

కార్యక్రమంలో ప్రవీణ్, మహేష్ కుమార్, గురుచరణ్, విజయ్ కుమార్, సిద్దు, సాయితేజ, నాగరాజు, బాలాజీ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.





## కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడిని గద్దె దించాలి

### సంవత్సారానికి రెండు కొట్ల ఉద్యోగాలను ఇస్తానని బిజెపి ఇవ్వలేదు

### నల్ల ధనాన్ని స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతానన్న మోడి హామిని మరచిపోయారు

### రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌లను ఎత్తివేసేందుకు మోడీ కుట్ర చెస్తున్నాడు

### జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి

**జహీరాబాద్, 02 మే, వెలుతురు:** ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడిని గద్దె దించుదాం.

ఓటర్ల చైతన్య బస్సు యాత్రలో మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు.

గత పదేళ్ళు గా అభివృద్ధి ని విస్మరించి కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడిని ఈ ఎన్నికలలో గద్దెదించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు.తెలంగాణ జాగో ( మేలుకో ), టిడిఎస్ఎఫ్ అధ్వర్యంలో సాగుతున్న ఓటర్ల చైతన్య బస్సు యాత్ర రెండవ రోజు జహీరాబాద్ లో నిర్వహించారు. ఉదయం రైల్వేస్టేషన్ వద్ద మార్నింగ్ వాకర్సతో, కూలీల అడ్డ పై, బస్టాండ్ వద్ద కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో 12 లక్షల కోట్లను వసూలు చేసి రాష్ట్రానికి నిధులు ఖర్చు చేయలేదన్నారు. 16 లక్షల కోట్లను అదాని, అంబానీలకు దొచిపెట్టరన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ లను ఎత్తివేసెందుకు కుట్ర చెస్తున్న మోడిని ఒడించాలన్నారు. ప్రజాస్వామ్యాన్నికి ప్రమాదకరంగా మారి దేవుళ్ళ పేరుతో ఓట్లను అడగటం సిగ్గు చేటన్నారు.

సంవత్సారానికి రెండు కొట్ల ఉద్యోగాలను ఇస్తానని, నల్ల ధనాన్ని స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతానన్న మోడి హామిని మరిచారన్నారు. బిసిల జనణన చెపట్టడం లేదన్నారు. ఈ బస్సు యాత్రలో ప్రొపెసర్‌లు కె.లక్ష్మినారయణ, పద్మజాషా, డిబిఎఫ్ శంకర్, జెవి చలపతిరావు, గొవర్ధన్ రాయ్, జనార్దన్, పులి కల్పన, నిర్మల, స్వరూప, మాసుద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

### కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

### లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

**మెదక్ బ్యూరో, మే 02, వెలుతురు:** లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, మెదక్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి, వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ రజ్వాన్షి IRS ,జిల్లా ఎస్పీ డా: బాలస్వామిలతో కలిసి పాల్గొన్నారు.

సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మధ్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు.సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మెదక్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాల తో పాటు వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఈసీ ఐ నుండి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్ల కు ఎఫ్ ఎల్ సి నిర్వహిస్తున్నట్లు,పూర్తి కాగానే రాండమైజ్షన్ ద్వారా అసంబ్లీ సెగ్మెంట్లకు కేటాయిస్తా మన్నారు.

సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మెదక్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి మాట్లాడుతూ, మెదక్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పన పూర్తయిందని, అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ రాజ్వాన్సి IRS మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ బాల స్వామి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పర్యవేక్షిస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనంగా బలగాలను ఏర్పాటు చేసి పోలింగ్ సులువుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎస్ఎస్‌టి బృందాలు నిత్యం చురుకుగా పనిచేస్తూన్నాయని, డబ్బు మద్యం రవాణాను అరికట్టే తీరు సంతృప్తిగా ఉందన్నారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నరు.





## జహీరాబాద్‌లో ఊపందుకొన్న బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

**జహీరాబాద్, 02 మే, వెలుతురు :** ఉద్యోగ భర్తీ ప్రక్రియను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్గోల్, తుంకుంట, బుచ్చినెల్లి గ్రామాలో మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాణిక్ రావు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చేసిన ఏ హామీ కూడా నెరవేర్చలేదని, కనీసం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పథకాలను కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చేవారాని కానీ 2014 లో అధికారంలో వచ్చిన టి ఆర్ ఎస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలను అందరికి ఇచ్చిందని పేర్కొన్నారు. రైతు బీమా, రైతు బంధు, తులం బంగారం ఏమయ్యా అని ప్రశ్నించారు. మంచి వ్యక్తి, తెలంగాణ ఉద్యమకారుడైన బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావుతో పాటు మాజీ మార్కెట్ ఛైర్మన్ గుండప్ప, ఆత్మ ఛైర్మన్ పెంటా రెడ్డి, రైల్వే బోర్డు మెంబెర్ షైక్ ఫరీద్, పి ఏ సి ఎస్ ఛైర్మన్ మచెందర్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, వహీద్, యూత్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, మానెన్న, చిన్న పటేల్, పర్వీజ్ పటేల్, ఇస్మాయిల్, గౌస్, విజయ్ రాథోడ్, అల్గోల్ చంద్ర కాంత్ రెడ్డి, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, తాహెర్ అలీ, అనిల్ , శ్రీనివాస్ రెడ్డి, రాజు తుంకుంట తాజా మాజీ సర్పంచ్ రాజు, ఓనమ్ రెడ్డి, సుదర్శన్, బుచ్చినెల్లి ఎంపీటీసీ బస్వరాజ్, మాజీ సర్పంచ్ అమిత్ కుమార్ , శ్రీనివాస్, గౌసోద్దీన్, ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్ పేట నుండి 5వేల మెజారిటీ ఇవ్వాలి

**రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది దేశంలో కూడా రావాలి...**

**దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి...**

**ఎన్నికల్లో బిజెపికి...బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలి...**

**నవాబుపేటలో బూత్ లెవెల్ కార్యకర్తల శిక్షణ సమావేశం...**

**రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి..చేవెళ్ల ఇంచార్జి భీం భరత్**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి వెలుతురు న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కుంగిపోకుండా అదే ఉత్సవంతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి,చేవెళ్ల ఇంచార్జి భీం భరత్ అన్నారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని లక్మారెడ్డి గార్డెన్ లో బూత్ స్థాయి కార్యకర్తల శిక్షణ సమావేశం మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి,చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ పాల్గొని వారు మాట్లాడుతూ బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడితేనే భారీ మెజారిటీ సాధ్యం అవుతుంది.సమయం లేదు కాబట్టి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి తిరిగి రంజిత్ రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలన్నారు.

ధర్మానికి అధర్మానికి మధ్య చేవెళ్ల గడ్డ పై యుద్ధం జరగనుందని చెప్పారు.మతతత్వ బీజేపీ పార్టీని ఓడించడానికి హిందూ,ముస్లిం అందరూ కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని ఇవ్వాలన్నారు. లౌకికవాదాన్ని ఎంచుకున్న కాంగ్రెస్‌ని గెలిపించు కుందామా..? మతతత్వ పార్టీ బిజేపీని గెలిపించు కోవాలో మీ అమూల్యమైన ఓటుతో తీర్పు ఇవ్వాలి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఇప్పటికే 4 గ్యారంటీలను అమలు చేసింది.

మహిళలకు ఫ్రీ బస్సు కోసం ఇప్పటికి ప్రభుత్వానికి రూ.1700 కోట్లు ఖర్చు అయ్యాయని చెప్పారు.

## కర్ణాటకలో మోసపూరిత పాలన జరుగుతుంది... ఓటర్లంతా బీజేపీని ఆదరించండి

**మానకొండూర్ అసెంబ్లీ ప్రవాసి ప్రభారీ ఆర్. మారుతి.**



**వెలుతురు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం మే 02:** కర్ణాటక లో గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల మోస పూరిత పాలన జరుగుతుందని కర్ణాటక రాష్ట్ర బీజేపీ నాయకులు, మానకొండూర్ అసెంబ్లీ ప్రవాసి ప్రభారీ ఆర్ మారుతి ఆరోపించారు. జాతీయ పార్టీ సూచనల మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధి పర్యటన సందర్భంగా బుధవారం మండలంలోని రేణికుంట, గొల్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లోని కార్యకర్తలను కలిసి ఓటర్లను మాట్లాడి బీజేపీ కే ఓటయ్యాలని అభ్యర్థించారు. బూత్ స్థాయిలో బీజేపీ సంస్థాగత నిర్మాణం విషయంలో కార్యకర్తలకు సూచనలు



ఇచ్చారు. కర్ణాటక లో మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైపల్యాలను తెలంగాణ ప్రజలు తెలపాలని కోరారు. మరోసారి ప్రధాని గా నరేంద్ర మోడీ నే ఉండాలని దేశ వ్యాప్తంగా ప్రజలంతా కోరుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ తోనే ప్రజలకు అవినీతి లేని పాలన ఉంటుందని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బీజేపీ ని ఆదరించాలని కోరారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బండి సంజయ్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించి,మోదీ సంకల్పించిన 400 ఎంపీ సీట్లలో భాగస్వాములు కావాలని కోరారు. ఆయా గ్రామాలలో ప్రచారం నిర్వహించి, వివిధ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకులతో పాటుగా కీలకమైన వ్యక్తులతో కలిసి ముచ్చటించారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, కో కన్వీనర్ బత్తిని స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, నావికాదళ మాజీ ఉద్యోగి మేడిపల్లి జనార్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహకారంతో మునుగోడుని సస్యశ్యామలం చేస్తా...

**మునుగోడు అభివృద్దే లక్ష్యం: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**వెలుతురు న్యూస్ నారాయణపూర్ మే 2:** నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని, నియోజక వర్గానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తానని మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం నారాయణపురం మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ర్యాలీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మునుగోడు నియోజకవర్గం అన్ని విధా లుగా వెనుకబడిందన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడినప్పటికీ అభివృద్ధి జరగకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం రాజీనామాకు సిద్ధమయ్యానని దాంతో కేసీఆర్ ప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ల దగ్గరికి వచ్చిందన్నారు. కానీ కెసిఆర్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన చరిత్ర మునుగోడు ప్రజలది అన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనతో తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం అవసరమైతే ప్రాణాలు ఇస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మారుస్తానని తెలిపారు.

ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వందల కోట్ల ఆస్తులు కూడ పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కొంతమంది కులం పేరుతో మతం పేరుతో



విద్వేషాలను రెచ్చగొడుతూ ఓట్ల కోసం నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.కుల మతాలకతీతంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని సమస్యను పరిష్కరించి కుటుంబం సభ్యుడిగా ఉంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు నెల్లికంటి సత్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పున్న కైలాస్ నేత, ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్చందర్ రెడ్డి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య,



పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,

మండల నాయకులు ఉప్పల లింగస్వామి, మందుగుల బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు అక్బర్ అలీ, ముద్దంగుల నరసింహ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, ఉప్పల నాగరాజు, శ్రీను నాయక్, బిక్షపతి నాయక్, బుజ్జి,కత్తుల లక్ష్మయ్య, బాలగోని మల్లేష్, చిలువేరు శంకర్, దూసరి వెంకటేశం,విడెం సాయికుమార్, శికిలమెట్ల హేమేందర్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

**వెలుతురు, గన్నేరువరం, మే 02:** బీఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, కరీంనగర్ ఎంపీ గా బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలంటూ బీఆర్ఎస్ గన్నేరువరం మండల అధ్యక్షుడు గంప వెంకన్న, జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, బూత్ కన్వీనర్ల ఆద్వర్యంలో మండల కేంద్రముతో పాటు, మాదాపూర్, పారువెల్ల , చీమలకుంటపల్లి, మైలారం, తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా గన్నేరు వరం మండలం ఏర్పాటు వినోద్ కుమార్ కృషే అని, గడప గడపకు కరపత్రాలు పంచి బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తుందని, ఆరు గ్యారంటీ పథ కాల అమలులో ప్రభుత్వం విఫలమైందని, బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మొద్దని, తెలంగాణాలో మల్లీ బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ఓటర్లను చైతన్య పరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలని కోరుతున్నారు. ఈ ప్రచారంలో న్యాత స్వప్న సుధాకర్, కుసుంబ నవీన, బామండ్ల తిరుపతి, దానబోయిన లక్ష్మయ్య, పుల్లెల లక్ష్మణ్, మీసాల ప్రభాకర్, బోయిని కుమార్, బోయిని అంజయ్య,సందవేని ప్రశాంత్, పాశం బాలయ్య, బూర శ్రీనివాస్, పాలెపు అజయ్, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హమాలీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వాసర యాదమల్లు



**నంగునూర్ మండలం, వెలుతురు మే02:** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలోని వివిద గ్రామాలలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వాసర యదమల్లు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు హమాలి కూలిలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేనీ రఘునందన్ రావు గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా హమాలీ కూలీలకు మరియు ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేయడం 10 సంవత్సరాలలో మనప్రధాని మోదీ చేసిన అభివృద్ధి పనులు వారికి వివరిస్తూ నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధానిగా చూడాలని కార్యకర్తలు అందరూ భావిస్తూ రఘునందన్ రావు నీ బారీ మెజారిటీ తో గెలిపించాలని వారికి వివరిస్తూ కార్యకర్తలు ప్రచార జోరు పెంచుతూ ప్రచారంలో హమాలి కూలి పనివారికి అందరికీ మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్**

**వెలుతురు నారాయణఖేడ్ మే 02:** మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బుజరాన్ పల్లి కమలాపూర్ టెన్కటి. ఆరేపల్లి గొట్టిముక్కుల కట్టెల





వెంకటాపూర్ . మాడ్సెట్ పల్లి కోత్తపేట పెద్ద శంకరంపేట పట్టణంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు... భారతీయ జనతా పార్టీతోనే దేశ సుస్థిర అభివృద్ధి సాధ్యమని.. గత పది సంవత్సరాలలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.. మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ శ్రీహరి సాయిలు మంగలి కృష్ణ విజయ్ రాజు రమేష్ అనిల్ భాను లింగం రాజు బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను పార్లమెంట్‌కు పంపండి.. అన్యాయాన్ని అడ్డుకుంటా

**ఏఎల్ఎఫ్‌బి పార్టీ ఎంపి అభ్యర్థి గుర్రపు మచ్చేందర్**

**సింహం గుర్తుకే మన ఓటు**

**వెలుతురు నారాయణఖేడ్ మే 02 :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండల కేంద్రంలో ఏ ఎల్ ఎఫ్ బి పార్టీ ఎంపి అభ్యర్థి గుర్రపు మచ్చెందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం మండల కేంద్రం చౌరస్తాలో రోడ్ షో లో




మాట్లాడుతూ వ్యవస్థ మారాలని వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలని పలు మార్లు పార్టీల లేక పాత నాయకుల ముఖాలను చూసి ఓటు వేశారని ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని మన ప్రాంతాన్ని అవినీతి రహిత ప్రాంతంగా మార్చుకుందామని గత ఎన్నికల్లో గెలిచిన ఏ ఒక్క ఎంపీ కూడా మన ప్రాంతానికి చేసింది ఏమీ లేదని అన్నారు. ముఖ్యంగా మనది వ్యవసాయ ఆదారిత ప్రాంతమని రైతులకు ఏ ఒక్క నాయకుడు రైతుల కొరకు ఏమి చెయ్యలేదని తాను రైతు బిడ్డను రైతన్న కష్టాలు తనకు తెలుసు అని వారి వృద్ధి కొరకు కృషి చేస్తా అన్నాను. ఈ కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్,నాగి రెడ్డి,గుఋప్ప శ్రీనివాస్,తుకారాం,షకీబ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

**- ఎంపీడీవో వెంకయ్య గౌడ్**

**శంకర్ పల్లి మే2 (వెలుతురు):** శంకర్‌పల్లి ప్రజాక్షేత్రంలో పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్, ఉపాధి హామీ సిబ్బందులకి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతున్న అన్ని గ్రామాలలో గల నర్సరీలను వంద శాతం మొక్కలను పెంచే విధంగా ఉండాలని రాబోయే హరితహారం లో వివిధ రకాల మొక్కలు వచ్చే విధంగా ప్రతిరోజు ప్రతి మొక్కలకు రెండుసార్లు నీరు అందేలా చూడాలని, షిప్పింగ్, గ్రీకింగ్ చేయాలని పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీవో నాగభూషణం, ప్లాంటేషన్ సూపర్వైజర్ రామచందర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.







## శేరిలింగంపల్లి ప్రజలు కాంగ్రెస్‌నే కోరుకుంటున్నారు...

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు.

తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్దె ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, నల్లగండ్ల గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికున్ని ఓటు అభ్యర్థించిన చామల...

**వలిగొండ,మే 02, వెలుతురు :**
భువనగిరి పార్లమెంటు పరిధిలోని వలిగొండ మండలం నాగారం గ్రామంలో ప్రచారంలో భాగంగా కల్లు గీత కార్మికుడు హనుమంతు గౌడ్‌ను కలిసి ఈ నెల 13 న జరిగే ఎన్నికలలో



కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని కోరిన భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి.



## ఓటేసి పార్లమెంటుకు పంపించండి....

### చిరువ్యాపారులను కోరిన భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**చౌటుప్పల్ వెలుతురు మే 02:**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో ఇంచార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్






కుమార్ రెడ్డి .చిరువ్యాపారులను, తోపుడుబండ్ల వ్యాపారులను , మటన్ షాప్ నిర్వాహకులు హెయిర్ స్టైల్ నిర్వాహకులు, మిర్చి బండి నిర్వాహకులను కలిసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. జాతీయ మెనిఫెస్టో కాపీలను వారికి అందించి వివరించారు.

### ఆర్టీసీ బస్సులో ప్రయాణం..

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ ఆర్టీసీ బస్సులో కండక్టర్ వద్ద టికెట్ కొనుగోలు చేసి ప్రయాణించిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి .ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

**వెలుతురు నారాయణఖేడ్ మే 02 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ , కంగ్టి మండల్ బొక్కస్ గావ్ , అంతర్గవ్ , గార్డెగావ్ , ముబారక్ పూర్ , కంగ్టి ఫంక్షన్ హల్ , బోర్గి , తడ్కాల్ తండా గ్రామలకు చెందిన ఆప్తుల వివాహ వేడుకలలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా నూతన వధూవరులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.
వారితో ఫయాజ్. శ్రీనివాస్ రెడ్డి. బాబు పాటిల్. బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు .తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ కుతంత్రాలను ప్రజలు తిప్పికొట్టాలి

### - భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మే 02:**
గత పదేళ్లుగా బీజేపీ అధికారంలో ఉండి సోషల్ మీడియా ద్వారా ఇతర పార్టీలను, భారత దేశ చరిత్రనే మార్చే విధంగా వీడియో రిలీజ్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుంది అని భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.
గురువారం రోజున మా ముఖ్యమంత్రి వర్యులు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి గారి మీద ఢిల్లీ పోలీసులు కేసు పెట్టి. హైదరాబాద్ కి వచ్చి అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. బీజేపీ పాలిత అంటే సెంట్రల్ గవర్నమెంట్ చేతిలో ఉన్నటువంటి ఢిల్లీ పోలీసులను వాడుకొని పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి గారిని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ని భయభ్రాంతులకు గురి చేసి ఏదో వేరే రాష్ట్రాల ముఖ్యమంత్రులు అరెస్టు చేసినట్లు చేస్తామని. జైల్లో పెడతామని భయపెట్టిచ్చే ప్రయత్నం బీజేపీ చేస్తుంది .ఇది ఒక ఆనవాయితీ అయిపోయింది వాళ్లకు గత 10 సంవత్సరాలుగా బి జె పీ పార్టీ సోషల్ మీడియా ద్వార దేశ నాయకుల చరిత్రను వక్రీకరించి తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత పదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీ వైఖరిపై దుష్ప్రచారంపై పోరాటం చేసి ఎన్నోసార్లు అరెస్టయి జైలుకు వెళ్లి వచ్చిన పరిస్థితి ఉంది.
వాళ్ళు ఎంత భయపెట్టినా భయపడే పరిస్థితి లేదు. ఒక్క సీటు కూడా రాదు అనే ఒక సర్వే రిపొట్లు రావడం వల్ల బీజేపీకి తెలంగాణలో ఇలాంటి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఒక పీసీసీ ప్రెసిడెంట్‌గా విడియోలు మార్ఫిడి చేయాల్సిన అవసరం ఏముంది రేవంత్ రెడ్డికి...
రేవంత్ రెడ్డి అన్ని సభలలో ఈ మధ్య కాలంలో బీజేపీ 400 సీట్లు వస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తది. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని మార్పులు చేర్పులు చేసి బడుగు బలహీన వర్గ ప్రజలకు అన్యాయం చేసే దిశగా రిజర్వేషన్లు రద్దు చేసే దిశగా ముందుకు పోతుందని ఓపెన్ గానే చెబుతున్నారు. అమిత్ షా వీడియోను మార్ఫింగ్ చేసి ప్రజలకు చూపాల్సిన అవసరం లేదు. తెలంగాణ ప్రజలు. మొన్ననే బిఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ వైఖరి నియంత పాలనను తరిమికొట్టారు. బీజేపీ పార్టీ కి కూడా అదే గతి పడుతుంది ఈ ఎన్నికలలో అని తెలియజేస్తున్నాను.







# చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**చౌటుప్పల్ వెలుతురు మే 02:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో సమాచార హక్కు చట్టం సంబం ధించిన అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. సమాచార హక్కు చట్టాన్ని గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందుబాటు లోకి తెచ్చినది.

ఈ చట్టాన్ని కాపాడాలని మార్గదర్శకంతో ప్రభుత్వం నడవాలని మీరందరూ ఒక సమిష్టిగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు.గత పది సంవత్సరాలుగా భారతదేశంలో గానీ మన రాష్ట్రంలో చీకటి జీవోలను తీసుకురావడం జరిగింది. తీసుకొచ్చిన జీవోలు ప్రజలకు తెలవకుండా అధికారాన్ని చలాయించి లక్షల కోట్ల అప్పు చేసి ప్రజలపై మోపారు.
సమాజం కోసం మంచి చేయాలని ఆలోచనతోటి ఈ కార్యక్రమాలను చేస్తున్నందుకు ఆర్టిఐ సభ్యులకు ధన్యవాదాలు. స్వచ్ఛందంగా ప్రజలకు మంచి జరగాలని మార్గదర్శకంగా ప్రభుత్వాలు పనిచేయాలని ప్రజలను మభ్యపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించి విధంగా ఉండకుండా ప్రజలు అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వాలు ఉండాలి అని తెలిపారు.

ప్రతి జీవోను కూడా ప్రజలకు తెలియజేసే విధంగా వాస్తవాలను తెలిసే విధంగా ఉండాలి అని, గతంలో కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు .

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచారం చైర్మన్ డా.వర్రె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ప్రజలు తిరస్కరించాలి

### దేశానికి గుండెకాయ భారత రాజ్యాంగం
### దళితుల ఓట్ల కోసం బిజెపి నాయకుల మాయమాటలు.
### డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**వరంగల్, వెలుతురు, మే 02:**
దేశానికి గుండెకాయ అలాంటి భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు తిరస్కరిస్తారని దళిత హక్కుల పోరాట సమితి(డి హెచ్ పి ఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. శివనగర్ లోని తమ్మెర భవన్ లో గురువారం విలేకరుల సమావేశంలో మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ఏనాడు ఈ దేశానికి పునాది అయిన రాజ్యాంగాన్ని గౌరవించ లేదు. వారు మను రచించిన రాజ్యాంగాన్ని కోరుకుంటూ వచ్చారు. ఇది ముమ్మాటికి రాజ్యాంగ న్యాయానికి విరుద్ధం. రాజ్యాంగ ధర్మాన్ని అడ్డుకునే దుర్బు ద్ధి. అంతరాలను సృష్టించే మను సిద్ధాంతంపై దళితులు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటారు. అందులో భాగంగానే 2024 ఎలక్షన్స్ చాలా కీలకమైనవిగా గుర్తిస్తున్నారు. మనువాద శక్తులు



2024 ఎన్నికల్లో అధికారాన్ని తమ వశం చేసుకుంటే ముందుతరాలు ఊహించని అమానవీయమైన జీవితాలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. కాబట్టి, రాజ్యాంగ వర్గాలు తమ రాజ్యాంగ అధికారం, పాలన కోసం బిజెపి పార్టీని ఓడించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2017 బీహార్ ఎలక్షన్లలో ఆర్ఎస్ఎస్ చీప్ మోహన్ భగవత్ ఈ రిజర్వేషన్లు ఇంకెన్నాళ్లు అని ప్రశ్నించారు.


ఆర్ఎస్ఎస్ బిజెపి మొదటి నుండి కూడా రిజర్వేషన్లను సమర్థించలేదు, సామాజిక వెనుకబాటుతనం కేంద్రంగా ఉన్న రాజ్యాంగంలో ఆర్టికల్ 15, 16 లను ప్రశ్నించడం ఆర్ఎస్ఎస్ బిజెపి రక్తంలోనే ఉంది. ఎస్సీ ,ఎస్టీ, ఓబీసీలు రాజ్యాంగం కల్పించిన అవకాశాల ద్వారా కొన్ని మెరుగైన అవకాశాలు పొందారు అది జీర్ణించుకోలేని ఆర్ఎస్ఎస్, బిజెపి రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు కాబోతున్న ఒక దళితున్ని, ఓబీసీని, ఆదివాసిని గాని ఆర్ఎస్ఎస్ చీఫ్ గా నియమించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎల్లెందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రవి, డి హెచ్ పి ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, జిల్లా కార్యదర్శి రొంటాల దేవా, నాయకులు చెంచల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జాతికి సర్దార్ సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శం

# అతని మార్గంలోనే రాజ్యాధికారం దిశగా పయనిద్దాం

### గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.
### శ్రీ కంఠమహేశ్వర విగ్రహం ప్రతిష్టాపన,కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 20116 రూ.విరాళంగా ఇచ్చిన సమ్మి గౌడ్
### నా కులమే నా బలగం.గౌడ కులస్థులందరు ఒకే తాటి పై ఉండి భవిష్యత్తులో మన సత్తా చాటుదాం..సమ్మిగౌడ్

**కేసముద్రం వెలుతురు మే 02:**
గౌడ జాతి కి సర్దార్ సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శం అతని మార్గంలోనే రాజ్యాధికారం దిశగా పయనిద్దామని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని కాట్రపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కంఠమహేశ్వర విగ్రహం ప్రతిష్టాపన ,కల్యాణ మహోత్సవం కు హాజరైన గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మన కులమే మన బలగం ,మనందరం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు.విగ్రహ ప్రతిష్టాపను కి తన బాధ్యతగా 20116 రూ.విరాళంగా ఇచ్చారు.గౌడ కులస్థులలో ఏ ఆపద వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు.కేజీకేఎస్ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ మాట్లాడుతూ గత 20సంవత్సరం



లుగా మా కాట్రపల్లి సొసైటీ కి అండ దండగ ఉంటూ ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ భరోసాగా ఉండే సమ్మన్న దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. అనంతరం గౌడ పెద్ద మనిషి పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికులు,గౌడ యువత తో కలిసి చిలువేరు సమ్మి గౌడ్ ను శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర బిక్షపతి,
నల్లగొప్పుల సాయిలు, బుర్ర యాకయ్య , నల్లగొప్పుల వెంకన్న, నల్లగొప్పుల రాజేష్ , పూజల సుధాకర్, గడ్డం



శ్రీనివాస్, అనంతుల నాగరాజు ,అనంతుల రాజు ,మారగొని సైదులు, మారగోని వెంకన్న ,చీకటి ప్రశాంత్, గంగాపురం కిరణ్ ,పూజల తరుణ్ ,గుణగంటి సతీష్ ,అనంతల సతీష్ ,వడ్లకొండ సుధాకర్ , మారగోని నరేష్ లతో పాటు బీసి నాయకులు సామల నర్సయ్య,గండి వేరేందర్ గౌడ్,రాజా,కళాధర్ లు పాల్గొన్నారు.

# క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామికం

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు




సిద్దిపేట,మే2(వెలుతురు): బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామిక మని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి చేస్తున్న ఈ కక్ష సాధింపులకు మూల్యం చెల్లించక తప్పదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. తన సంతకం ఫోర్జరీ చేయడంతోపాటు, ఫేక్ సర్క్యులర్ ప్రచారం చేసిన క్రిశాంక్, ఇతర బీఆర్ఎస్వీ నాయకులపై చర్యలు తీసుకోవాలని చీఫ్ వాడ్డన్ మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఓయూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వైపు వస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద నల్లగొండ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం క్రిశాంక్‌ను ఓయూ పోలీసులకు అప్పగించగా, ఆయనను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం ఈస్ట్‌మారేడ్‌పల్లిలోని మెజిస్ట్రేట్ నివాసానికి తరలించేందుకు అన్నీ సిద్ధం చేశారు. కానీ మెజిస్ట్రేట్ అందుబాటులో లేకపోవడంతో అప్పటి వరకు క్రిశాంక్‌ను నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో ఉంచినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. క్రిశాంక్ వాంగ్మూలాన్ని నమోదు చేసిన అనంతరం సాయంత్రం 5.40 గంటలకు అరెస్టు విషయాన్ని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. రిమాండ్ రిపోర్టులో క్రిశాంక్‌పై 2011 నుంచి నమోదైన దాదాపు 14 కేసులూ బనాయించడం గమనార్హం.

# నిరంతర విద్యుత్ ఘనత కెసిఆర్‌దే

### సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత

### ఢిల్లీలో పాగా వేయాలంటే టిఆర్ఎస్ గెలవాలి

నిజామాబాద్,మే1(వెలుతురు): తెలంగాణలో నిరంతరంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత నాటి సిఎం కెసిఆర్ మాత్రమేనని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఇప్పుడు దానిని సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. నిరంతరం కోతలు విధిస్తున్న ఘటనలు కోకొల్లలని, గ్రామాలకు వెళితే ప్రజలే చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర విద్యుత్‌ను సక్రమంగా అమలు చేయడం లేదని



అన్నారు. అలాగే గతంలో కెసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను, రైతు కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసారని అన్నారు. రైతులకు ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి, అందించి పారదర్శకంగా నిలిచే పాలన అందించారని అన్నారు. రైతులు ఏవిధంగా మరణించినా రూ, 5 లక్షల బీమా అందిస్తోంది కేసీఆరే నన్నారు. రైతులకు రూ. లక్ష లోపు రుణాలను మాఫీ చేశామన్నారు. మిషన్ కాకతీయలో చెరువులను అభివృద్ధి పరచారన్నారు. చెరువులకు నీళ్లు కావాల్నా.. రైతుబీమా కావాలన్నా.. కెసిఆర్ కారణమని తెలిసిపోయిందన్నారు. ఎంపి ఎన్నికల్లో కనీసం 12సీట్లు గెలవడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఓవైపు సంక్షమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధిలోనూ అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలుపుకున్నామని అన్నారు. ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరోమారు కారుగుర్తుపై ఓటు వేయాలన్నారు. ఇకపోతే అన్ని వర్గాల వారికి చేయూత నందిస్తున్న కారణంగా కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.దేశంలోనే అభివృద్ధి పరంగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలిపి ఉత్తమ సీఎంగా గుర్తింపు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వృద్ధులకు వెయ్యి, వికలాంగులకు రూ.1500 పింఛన్లు అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణలో మరింత అభివృద్ధి జరుగాలంటే టీఆర్ఎస్ పార్టీ ఎంపిలను గెలిపించుకోవాలని ఆయన కోరారు. నిజామబాద్‌లో తమ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని అన్నారు.

# కెసిఆర్‌పై ఎన్నికల ప్రచార నిషేధం

### మోడీ,రేవంత్‌ల కుట్ర అన్న జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,మే2(వెలుతురు): కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించడం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికుట్రలో భాగమేనని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రచార నిషేధం, ఓటుకి నోటు కేసుపై ఎమ్మెల్యే స్పందించారు. మోదీ మత విద్వేషాలు, సీఎం రేవంత్ విద్వేష ప్రసంగాలు, ఫేక్ వీడియోలు ఈసీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రతో రేవంత్, మోదీకి వణుకుడు మొదలైంది.ఆరు యాత్రలతోనే ఇద్దరి కాళ్ల కింద భూమి కంపిస్తుందన్నారు. ఇద్దరు కుట్ర చేసి కేసీఆర్ ప్రచారం ఆపేలా కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ వెంట ప్రజా ప్రభంజనం చూసి భయపడుతూ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ని అడ్డుకోవడంతో ప్రచారానికి మించి రెట్టింపు ప్రజా మద్దతు వస్తుందన్నారు.రేవంత్ ఢిల్లీ మూటల పై సమాచారం ఉంటే మోదీ ఎందుకు కేసులు



పెట్టడంలేదని నిలదీశారు. రేవంత్ అవినీతి తెలిసినా మోదీ విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయి? కేసీఆర్ లేవనెత్తుతున్న ప్రజా సమస్యలను చర్చకు రానీయకుండా పక్కదారిపట్టించడం కోసమే డ్రామాలాడుతున్నరని విమర్శించారు. ప్రజల్లో చర్చ మొదలైంది. ఎన్ని నిషేధాలు పెట్టినా బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేదన్నారు.

# రాష్ట్రంలో హీట్‌వేవ్

హైదరాబాద్,మే2(వెలుతురు): రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. అంతటా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది. అయితే రానున్న రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశాలు ఉన్నట్లు భారతీయ వాతావరణ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రావణి తెలిపారు. తెలంగాణలో టెంపరేచర్లు పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. గత రెండు మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ బిల్డప్ అవుతోందని, అన్ని ప్రాంతాల్లోనూ 44 డిగ్రీలు నమోదు అవుతున్నట్లు ఆమె చెప్పారు. మరో నాలుగు రోజుల పాటు ఇలాంటి టెంపరేచర్లే కొనసాగనున్నట్లు శ్రావణి తెలిపారు. ఇవాళ ఆరెంజ్ అలర్ట్ జారీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

# ఎన్నికల వేళ సరిహద్దుల్లో అప్రమత్తం

### అసాంఘిక శక్తుల ప్రవేశంపై నిఘా - నాటుసారా అమ్మకాలపైనా కన్ను

నిజామాబాద్,మే1(వెలుతురు): ఎన్నికల నేపథ్యంలో పోలీసులు జిల్లాలలో నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల కార్యకలాపాలపై దృష్టి సారించేందుకు ప్రత్యేక నిఘా బృందాలను నియమించారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు జిల్లాలను జల్లెడ పడుతున్నాయి. జిల్లాలలో సంఘ వ్యతిరేక శక్తులు ప్రవేశించకుండా సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలలోని సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లా మహారాష్ట్ర సరిహద్దును ఆనుకుని ఉన్నందున అన్ని ప్రాంతాల్లో నిఘా పెంచామన్నారు. పరీవాహక ప్రాంతం వెంట కూంబింగ్ ముమ్మరం చేశామని, సంఘ వ్యతిరేక శక్తులు జిల్లాలో ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీని అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో నాటుసార కేంద్రాలు, బెల్టు దుకాణాలను అరికట్టడంతో పాటు విక్రయాలు జరిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇతరులను కించపరిచేలా మాట్లాడటం, సోషల్ మీడియాలో అభ్యంతకర పోస్టులు పెట్టినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు




సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు అక్రమ రవాణాను నివారించేందుకు నిఘా మరింత పెంచారు. ఇందులో భాగంగానే తెలంగాణ, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న వాంకిడి, సిర్పూర్(టి)తోపాటు ఆసిఫాబాద్, గోలేటి ఎక్స్‌రోడ్, కాగజ్‌నగర్‌లో ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మహారాష్ట్ర నుంచి అక్రమంగా మద్యం సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మద్యం తరలిం పుపైనా ఎక్సైజ్ అధికారులు నిఘా పెట్టారు. ఎన్ని కలకు ముందు ఏరులై పారే మద్యం అమ్మకాలు, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఇతర ప్రాంతల నుంచి అక్రమంగా మద్యం తరలిపోకుండా ప్రత్యేక తనిఖీలపై సైతం చేపడుతున్నారు.

# కాపుల చుట్టూ ఎపి రాజకీయాలు

### వీరి మద్దతుపై సర్వత్రా ఆసక్తి

### పవన్ కళ్యాణ్, ముద్రగడల ప్రభావంపైనా చర్చ

కాకినాడ,మే2(వెలుతురు): ఏపీ ఎన్నికల్లో రాజకీయమంతా కాపుల చుట్టూ తిరుగుతోంది. వారి ఓట్ల కోసం అన్ని పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగడంతో ఆయకు కొంతమేర మద్దతు పెరిగింది. అయితే ముద్రగడ పద్మనాభం వైకాపాలో చేరడంతో ఆయన కూడా కొంతమేర ఓట్లను చీలుస్తారని భావిస్తున్నారు. ఈ క్రమంలో వీరి ఓట్లు ఎవరికి పడతాయన్నచర్చ సాగుతోంది. అలాగే పవన్ కళ్యాణ్, ముద్రగడ పద్మనాభంలలో ఎవరు ఎక్కువ సీట్లపై ప్రభావం చూపుతారన్న చర్చ కూడా సాగుతోంది. ఏపీలోని కొన్ని జిల్లాల్లో కాపు ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో గెలుపోటములను నిర్ణయించే శక్తిగా కాపు సామాజికవర్గం ఓటర్లు ఉన్నారు. దీంతో ఆ సామాజిక వర్గం ఓట్లను ఆకర్షించడానికి అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. 2019 ఎన్నికల్లో కాపుల్లో ఎక్కువమంది వైసీపీకి ఓట్లు వేసినట్లు గత ఎన్నికల ఫలితాలు తెలియజేస్తున్నాయి. అదే సమయంలో కాపుల ఓట్లు 3పార్టీలకు చీలిపోవడంతోనూ ఎన్నికల ఫలితాలు





ఏకపక్షంగా వచ్చాయి. ప్రస్తుతం మాత్రం ఆ పరిస్థితి కనిపించడంలేదు. ముఖ్యంగా మొన్నటివరకు కాపుల్లో ఐక్యత లేదనే ప్రచారం ఆ సామాజికి వర్గానికి చెందిన కొందరు నేతలు బహిరంగంగానే చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈ సామాజికవర్గం ఓట్లు ఎవరికి పడతాయనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠగా మారింది. కాపు సామాజిక వర్గంలో పెద్దలుగా చెప్పుకునే ఒకరిద్దరిని తమవైపు తిప్పుకోవడం ద్వారా ఆ సామాజిక వర్గం ఓటర్లను ఆకర్షించవచ్చనే వైసీపీ ప్రయత్నం విఫలమైనట్లు తెలుస్తోంది. ముద్రగడ పద్మనాభంతో పవన్‌కళ్యాణ్‌ను తిట్టించి.. పార్టీలో చేర్చుకోవడం ద్వారా పద్మనాభంపై కాపులు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరడం ద్వారా కాపులంతా పవన్‌కళ్యాణ్‌కే మద్దతు ఇస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. కాపులు వైసీపీకి మద్దతు ఇవ్వడం ద్వారా తమ సామాజికవర్గానికి కలిసొచ్చేది ఏమి లేదని, రాజకీయంగా తాము ఉనికిని కోల్పోయే ప్రమాదముందనే విషయాన్ని కాపు నేతలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇది ఇప్పుడు జనసేనకు కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది. కాపులు జనసేనకు మద్దతిచ్చి.. ఎక్కువ సీట్లు గెలిపిస్తే.. తమ సామాజిక వర్గానికి రాజకీయ పలుకుబడి మరింతగా పెరుగుతుందనే ఆలోచనలో కాపులు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఐదేళ్లల్లో ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన

### ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తాం

### విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్

విజయవాడ,మే2(వెలుతురు): కూటమి పార్టీల అభ్యర్థులకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ తెలిపారు. ఉపాధి, ఉద్యోగాలు, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలని కోరుకుంటున్నారన్నారు. ఐదేళ్లల్లో ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. గత ఐదేళ్లల్లో ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తు నాశనం అయ్యిందని విమర్శించారు. డిగ్రీలు, పిజీలు చేసినా పొట్ట చేత పట్టుకుని వలస వెళ్లారన్నారు. కొంతమంది గంజాయి వంటి దురలవాట్లకు బానిసగా మారుతున్నారన్నారు. టీడీపీ నేత నారా లోకేష్ ఇప్పటికే దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి, ఇరవై లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతారని హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐ వింగ్ తరపున కూడా లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. కూటమి పార్టీల తరపున చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగన్ కోడి కత్తి డ్రామా ఆడాడు నాడు ప్రజలు నమ్మారు. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడాడు... ప్రజలు చీదరించుకున్నారు. అన్నిసార్లు ప్రజలను మోసం చేయాలంటే సాధ్యం కాదు' అంటూ సెటైరికల్ కామెంట్స్



చేశారు. ఎన్నికల హామీలు ఇవ్వకుండా ఐదేళ్లల్లో మోసం చేస్తూనే ఉన్నారన్నారు. వైసీపీ ప్రచారం నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని తెలిపారు. చంద్రబాబు క్రైసిస్ మేనేజర్ అని... సంక్షోభ పరిస్థితిలో కూడా సంపద సృష్టించ గలరన్నారు. 200 నుంచి 2000 పెన్షన్ పెంచిన చరిత్ర చంద్రబాబు ది అని చెప్పుకొచ్చారు.నవరత్నాలు పేరుతో ప్రజలను మోసం చేసిన చరిత్ర జగన్ ది అని అన్నారు. మద్య నిషేధం అన్న జగన్... కల్తీ మద్యం వ్యాపారిగా మారారని తెలిపారు. నాసిరకం మద్యం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆన్‌లైన్ కాకుండా నగదు మాత్రమే తీసుకుని దోచుకున్నారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో టీడీపీ చాలా బలంగా ఉందని... కూటమి తరపున బీజేపీ, జనసేన తోడు అయ్యాయన్నారు. మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలయిక రాష్ట్ర దశ దిశ మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. ప్రజల సొంతింటి కలను చంద్రబాబు సాకారం చేస్తారన్నారు. విజయవాడలో ప్రధాని మోదీ రోడ్ షో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్నివిధాలా విజయవంతం చేసేలా కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామన్నారు.

ఏపీలో ఉన్న ప్రధాన సమస్యలను మోదీ దృష్టికి తీసుకెళ్లి వివరిస్తామని అన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో ఉన్న ఇబ్బందుల పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని కోరతామన్నారు. ప్రజలంతా కూటమి విజయం కోరుతున్నారన్నారు. చంద్రబాబు సీఎంగా అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలే ధీమాగా చెబుతున్నారని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు

### ఖాతాల్లో పడకపోవడంతో ఆందోళన

విజయవాడ,మే2(వెలుతురు): పెన్షనర్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. మే 1 నుంచి మూడు రోజుల పాటు పెన్షన్లు పంపిణీ చేస్తామంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం మేడే బ్యాంకులకు సెలవు కావడంతో ఈరోజు ఉదయం నుంచి బ్యాంకుల వద్దకు పెన్షనర్లు చేరుకున్నారు. పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పెన్షన్‌దారులు పడిగాపులు కాస్తున్నారు. తీరా పెన్షన్లు పొందే క్రమంలో బ్యాంకు అధికారులు చెబుతున్న రూల్స్‌తో పింఛన్‌దారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వృద్ధులు, వికలాంగులు బ్యాంకులకు వచ్చి పెన్షన్లు తీసుకునే క్రమంలో బ్యాంకు అకౌంటు రన్నింగ్‌లో లేదని బ్యాంక్ యాజమాన్యం చెబుతోంది. బ్యాంకు అకౌంటు రన్నింగ్‌లో పెట్టుకోవాలంటే ఆధార్ జిరాక్స్, పాన్ జిరాక్స్, బ్యాంకు వాళ్ళు ఇచ్చిన అప్లికేషన్ ఫిలప్ చేసి ఇవ్వాలని బ్యాంక్ సిబ్బంది రూల్స్ పెట్టారు. ఇవి రెండు ఇస్తేనే అకౌంట్ ఆపరేషన్‌లోకి వస్తుందని బ్యాంక్ సిబ్బంది చెబుతున్నారు. ఈరోజు సాయంత్రం అకౌంట్‌ఆపరేషన్‌లోకి వస్తుందని, రేపు వచ్చి డబ్బులు తీసుకోవాలని బ్యాంక్ అధికారులు తెలిపారు. అయితే కొందరు పెన్షనర్లకు అసలు పాన్‌కార్డు అంటే ఏంటో కూడా తెలియని పరిస్థితి. చదువురాని తమని ఇంత ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వృద్ధులు కన్నీరు పెట్టుకుంటున్నారు. తమను ఇలా ఎన్ని రోజులు ఎండల్లో తిప్పుతారని పెన్షన్‌దారులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బ్యాంక?ల వద్ద పెన్షన్‌దారులు ఎదురుచూపులు చూస్తున్నారు. మారుమూల గ్రామాల్లో బ్యాంక్ శాఖలు లేకపోవడంతో మండల కేంద్రాల్లోని బ్యాంక్‌లకు ఆటోలు, బస్‌లలో పెన్షన్‌దారులు చేరుకుంటున్నారు. కాగా.. రాష్ట్రంలో 48 లక్షల 96 వేల మంది పెన్షన్ దారులకు బ్యాంక్ అకౌంట్‌లు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అయితే మెజారిటీ బ్యాంక్ అకౌంట్లు ఇన్‌ఆపరేట్ మోడ్‌లో ఉన్నాయని




బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అకౌంట్ల ఆపరేషన్ మోడ్‌లోకి తీసుకురావాలంటే కొంత అమౌంట్ కూడా డిపాజిట్ కింద ఉంచాలని బ్యాంక్ సిబ్బంది తెలిపారు. పాన్ కార్డు అంటే ఏమిటో చదువు రాని వాళ్లకు తమకు ఎలా తెలుస్తుందని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రశ్నించారు. సచివాలయాలలో తమకు పెన్షన్లను ఇవ్వకుండా బ్యాంకుల చుట్టూ తిప్పటం ఎంత వరకు సమంజసం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎండలకు నిన్ననే ఇద్దరు మృతి చెందారని, ఇంకెంత మందిని బలి కోరతాడు ఈ జగన్ అంటూ పెన్షనర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై అబద్ధపు ప్రచారాలు

### ప్రతిపక్షాల తీరును తప్పుపట్టిన మంత్రి బొత్స

విశాఖపట్నం,మే2(వెలుతురు): ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ఎటువంటి సందేహాలు వద్దని.. జిరాక్స్ పేపర్లు ఇస్తారు అనేది అబద్ధమన్నారు. భూ హక్కు దారులకు ప్రయోజనం కలిగేలా యాక్ట్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. దళారి వ్యవస్థ ఉండకూడదని యాక్ట్ తెస్తున్నామని చెప్పారు. ఎన్నికలు కోడ్ లేకపోతే తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోనే వారమన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం చేయాలని కేంద్ర



ప్రభుత్వం రాష్ట్రలకు సలహాలు, సూచనలు ఇచ్చిందన్నారు. ప్రజల ఆస్తులను మరింత రక్షణ కల్పించాలనేది సీఎం జగన్ ఆలోచన అని చెప్పుకొచ్చారు. వైసీపీ పథకాలను, మేనిఫెస్టో పేజీలను చంద్రబాబు కాపీ కొట్టారని ఆరోపించారు. టీడీపీ మేనిఫెస్టో చెత్త బుట్టలో వేయడానికి తప్ప దేనికి పనికి రాదన్నారు. ఎన్డీయే మేనిఫెస్టోపై మోదీ, పురంధేశ్వరి బొమ్మలు ఏవి అని ప్రశ్నించారు. కూటమి పార్టీలే మేనిఫెస్టోను అంగీకరించనప్పుడు రాష్ట్ర ప్రజలు ఎందుకు ఆమోదించాలన్నారు. మంచి పని చేస్తున్న సీఎం జగన్ ఫోటో సర్వే రాళ్ళ మీద వేస్తే తప్పేంటి? అని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.





## భోజనం చేసిన ఎంత సమయం తర్వాత

# నీళ్ళు తాగాలి?

**మనం మన ఆహారంతోపాటుగా అనుసరించే అంశాలలో నీరు తాగడం కూడా ఒకటి. అంతేకాదు, ఇది మనలో అనేక మందికి తప్పనిసరి అలవాటుగా ఉంటుంది. అవునా? ఆహారం సులభంగా కడుపులోకి వెళ్ళాలన్న ఆలోచనతో నీరు తరచుగా తీసుకోవడం జరుగుతుంటుంది. కొందరైతే ఆహారం కన్నా అధికంగా నీటిని తీసుకుంటూ ఉంటారు. లేనిచో దాహంతో కూడిన అనుభూతికి లోనవుతూ ఉంటారు. నీరు ఎంత గొప్పదయినప్పటికీ, జీవితంలో మనకు అందుబాటులో ఉండే అమృతం వలె ఉన్నప్పటికీ, రోజులో తరచుగా తీసుకుంటున్నాకూడా, భోజనం చేసేటప్పుడు సాధ్యమైనంత తక్కువగా వినియోగింపబడాలని గుర్తుంచుకోండి. కొందరైతే ఆహారం పూర్తిగా తీసుకున్న తర్వాత, ఒకేసారి నీటిని స్వీకరిస్తుంటారు. కానీ ఎంత సమయం తర్వాత తీసుకోవాలి, మరియు ఎంత మోతాదులో తీసుకోవాలి అన్న విషయాలు కూడా ప్రామాణికంగా ఉంటాయి.**

**మొదట్లో ఈ నియమాన్ని అనుసరించడం కొంచెం అసాధ్యంగానే అనిపించవచ్చు, కానీ అలవాటుగా చేయడం మొదలుపెడితే క్రమంగా సులభమవుతుంది. ఇవన్నీ చదివిన తరువాత, మీ తల తిరిగే ప్రశ్న ఒకటి మెదులుతుంది. ఆహారం తీసుకున్న వెంటనే నీరు తాగవచ్చా? లేక కొంత సమయం వేచి ఉండాలా? అయితే ఎందుకు? ఆహారం తీసుకున్న తర్వాత, తక్షణమే నీరు ఎందుకు త్రాగకూడదు?**

ఆహారం తరువాత మాత్రమే నీటిని పరిహరించాలి అన్నది తప్పు అని గ్రహించాలి. వాస్తవానికి ఇది మూడు విధాల ప్రక్రియగా ఉంటుంది. ఆహారం ముందు, ఆహారం తీసుకునే సమయంలో మరియు ఆహారం తీసుకున్న తర్వాత నీటిని తీసుకోవలసి ఉంటుంది. అది కూడా కొద్ది మొత్తాలలో.

ఆహారం తీసుకున్న తర్వాత నీటిని తీసుకునేందుకు కనీసం అరగంట వేచి ఉండాలని గుర్తుంచుకోండి. మరియు గ్లాసును మించిన మోతాదు లేకుండా చూసుకోండి. ఎందుకంటే, మనం మన ఆహారాన్ని జీర్ణం చేసుకోవడానికి సుమారుగా రెండు గంటల సమయం పడుతుంది. ఆహారం, మన అన్నవాహిక నుండి జీర్ణాశయానికి, ఆతర్వాత మన పెద్దపేగుకు చేరి, చివరకు మన శరీరం నుంచి బయటకు విసర్జించబడుతుంది.

మన దేహం ఆహారాన్ని జీర్ణం చేసే సమయంలో ఉత్పత్తి అయ్యే ఒక నిర్ధిష్ట ద్రవం, ఘననిష్పత్తిలో ఉంటుంది. ఆహారం తిన్న తరువాత నేరుగా నీటిని సేవించినప్పుడు ఈ సంతులనం అంతరాయానికి గురవుతుంది. ఇది ఆహారం జీర్ణం కావడానికి తీసుకునే సహజ సమయాన్ని అస్తవ్యస్తం చేయడంతో పాటుగా, సాధారణం కన్నా అధిక క్యాలరీల వినియోగానికి దారితీస్తుంది. అంతేకాకుండా కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలకు దారితీస్తుంది.

ఆహారం మరియు నీటిని వినియోగించే సమయంలో, కనీసం 30 నిమిషాల వ్యవధి ఉండాలని సిఫార్సు చేయబడుతుంది. ఈ 30 నిముషాలలో మన శరీరం జీర్ణక్రియలలోని తరువాతి దశలోనికి ప్రవేశిస్తాయి. ఆహారంతో పాటుగా నీరు అధికం తీసుకోవడం మూలంగా జీర్ణక్రియ ప్రక్రియలకి అంతరాయం ఉంటుంది. కానీ కాస్త వ్యవధిని ఇచ్చిన తర్వాత నీటిని కొద్ది మొత్తాలలో తీసుకోవడం ద్వారా, జీర్ణక్రియలు సులభంగా జరిగేందుకు వీలవుతుంది. ఆహారం తీసుకున్న తర్వాత నేరుగా నీటిని తాగడం మూలంగా జీర్ణక్రియలో అత్యంత ముఖ్యమైన జీర్ణ రసాలు మరియు ఎంజైములు కూడా కరిగింపబడుతాయి. క్రమంగా ఈ ఎంజైములు తక్కువగా ఉన్న కారణంగా మన శరీరంలో ఆమ్ల స్థాయిలు పెరిగేందుకు దారితీస్తుంది. క్రమంగా గుండెల్లో మంట, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు కూడా దారితీస్తుంది. ఒక్కోసారి తీసుకునే ఆహారాన్ని అనుసరించి తీవ్రతరం కూడా కావొచ్చు.

ఆహారాన్ని జీర్ణం చేసే సమయంలో, కొన్ని అవసరమైన పోషకాలు కూడా శరీరం ద్వారా శోషించబడతాయి; అయితే, భోజనం తరువాత నేరుగా నీటిని తాగడం మూలంగా, పోషకాలు శోషించుకునే ఆస్కారం లేక, నేరుగా జీర్ణవ్యవస్థకు తరలించబడుతాయి. క్రమంగా మీరు ఎంత పోషకభరితమైన ఆహారం తీసుకున్నా కూడా, సరైన పోషకాలు మీ శరీరానికి అందకుండా జీర్ణమైపోతాయి.

భోజనం తర్వాత నేరుగా నీటిని తీసుకునే అలవాటు కారణంగా, ఈ ప్రక్రియ జీర్ణక్రియను ప్రభావితం చేయడమే కాకుండా, మనం తీసుకునే ఆహారంలోని నాణ్యతను కూడా దెబ్బతీస్తుంది. అన్నిటిని మించి, నీటికి సహజ సిద్దంగా ఆహార ఉష్ణోగ్రతలను క్రమబద్దీకరించే లక్షణాన్ని కలిగి ఉంటుంది. క్రమంగా మనం వినియోగించే అన్నిరకాల ఆహారాలకి చల్లదనాన్ని జోడిస్తుంది. కావున అతిశీతల నీటిని ఆహారం సమయంలో వినియోగించడం కూడా కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుందని గుర్తుంచుకోవాలి.

ఇది మన శరీరాలకి నిజంగా ప్రతికూలమైన అంశంగా ఉంటూ, స్థూల కాయానికి కూడా దారితీస్తుందని చెప్పబడుతుంది. జీర్ణక్రియ ప్రక్రియను ప్రధానంగా ప్రభావితం చేయడం ద్వారా, జీర్ణ వ్యవస్థలో మిగిలిపోయిన జీర్ణంకాని ఆహారం ద్వారా అదనపు కొవ్వు నిక్షేపాలను పెంచడం ద్వారా ఊబకాయానికి దారితీయవచ్చు. మన శరీరంలో పేరుకుని ఉండే జీర్ణంకాని ఆహారం నుండి వెలువడే గ్లూకోజ్, కొవ్వుగా మారుతుంది. క్రమంగా మన శరీరంలో స్థానం ఏర్పరచుకుంటూ ఉంటుంది.

దీని మూలంగా మన శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలు పెరగడమే కాకుండా రక్తంలోని చక్కెర స్థాయిలు కూడా పెరగడానికి కారణమవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం మూలంగా మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులకు దారితీస్తుంది.

ఊబకాయం మరియు మధుమేహం మాత్రమే కాకుండా, ఆహారం తరువాత నేరుగా నీటిని తీసుకోవడం ద్వారా, యూరిక్ యాసిడ్ స్థాయిలు, ఎల్ డిఎల్ కొలెస్ట్రాల్, వి.ఎల్.డి.ఎల్ మరియు ట్రైగ్లిజరైడ్లు కూడా పెరుగుతాయి. అన్నివేళలా మిమ్మల్ని మీరు హైడ్రేట్‌గా ఉంచుకోవాలని మరియు సాధ్యమైనంత వరకు నీటిని తాగాలని, క్రమంగా భోజనం విషయంలో, ఆహారం తీసుకున్న ముప్పై నిమిషాల తరువాత, నీరు తాగేలా అలవాటు చేసుకోండి. ఈలోపు అవసరమైతే ఒక సిప్ తీసుకోండి. ఏ అలవాటు కూడా అంత తేలికగా వెంటనే అలవడడం సాధ్యం కాదు. కానీ ఆరోగ్యం దృష్ట్యా ఆలోచన చేస్తే, ఒక క్రమశిక్షణ మరియు పట్టుదలమీద దేన్నైనా సాధించవచ్చునని గుర్తుంచుకోండి.

మీరు తీసుకునే ఈ చిన్నఅడుగును ఒక అలవాటుగా చేసుకోవడం ద్వారా మీకు మంచి జీర్ణ వ్యవస్థను అందివ్వగలుగుతుంది. కాబట్టి, నీటిని తరచుగా తాగండి, కేవలం ఆహారం తీసుకునే సమయంలో మాత్రమే కొన్ని జాగ్రత్తలు అనుసరించవలసి ఉంటుందని గుర్తుంచుకోండి.

### ఎల్ డిఎల్ (తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు, చెడు కొలెస్ట్రాల్):

దీన్నే చెడు కొలెస్ట్రాల్ అని కూడా వ్యవహరిస్తారు. పైన చెప్పిన విధంగా మన శరీరంలోని జీర్ణంకాని ఆహారం, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి దారితీసే ఫ్యాట్ గా మారుతుంది. అంతేకాక, ఎల్.డీ.ఎల్ కొలెస్టరాల్ స్థాయిలు పెరిగినప్పుడు, ధమనులు, సిరల మధ్యలో కొవ్వు నిక్షేపాలు పేరుకునిపోవడం ద్వారా గుండెకు రక్తసరఫరాలో ఆటంకం ఏర్పడుతుంది. క్రమంగా ఈ పరిస్థితి శరీరంలో రక్తపోటును పెంచుతుంది, ఇది తరచుగా జరుగుతున్న ఎడల, గుండెపోటుకు కూడా దారితీస్తుంది.

### వి.ఎల్.డి.ఎల్ (అతి తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు):

ఎల్.డీ.ఎల్ కన్నా అధ్వాన్నమైన చెడు కొలెస్ట్రాల్ వి.ఎల్.డి.ఎల్. మన శరీరంలో వి.ఎల్.డి.ఎల్, జీర్ణ క్రియలు సక్రమంగా లేకపోవడం మూలాన పెరుగుతుంది. మరియు దీర్ఘకాలికంగా వి.ఎల్.డి.ఎల్ స్థాయిలు పెరిగుతున్న ఎడల, అది ప్రాణాంతకం కావొచ్చు.

### యూరిక్ ఆమ్లం:

యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం మూలాన మోకాళ్ల నొప్పులు, భుజం నొప్పులు కలగడంతో పాటుగా, మణికట్టు కీళ్లలో కూడా నొప్పి పెరిగేందుకు కారణంగా తయారవుతుంది. ఇది చీలమండలు, మోచేతులు, మణికట్టు వంటి ప్రదేశాలలో వాపుకు దారితీస్తుంది.

### ట్రైగ్లిసరైడ్స్

జీర్ణంకాని ఆహార నిక్షేపాలు పేరుకుని పోవడం, భోజనం తర్వాత నేరుగా నీరు సేవించడం మూలాన ట్రైగ్లిసరాయిడ్స్ స్థాయిలు పెరగడానికి దారితీస్తుంది. ట్రైగ్లిసరాయిడ్స్ అనేవి ప్రాథమికంగా సహజ కొవ్వులుగా, మరియు నూనెల్లో ప్రధానమైన భాగాలుగా ఉంటాయి. అందువలన, అధిక ట్రైగ్లిజరైడ్ స్థాయిలు గుండె ప్రమాదాలకు దారితీయవచ్చు మరియు అత్యంత తీవ్రమైన పరిస్థితుల్లో మెదడు లేదా గుండెకు పూర్తిగా రక్తసరఫరాను ఆపివేసి, ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. అంతేకాక, కొంత మంది ఆహారం తిన్న తరువాత ఐస్ కోల్డ్ వాటర్ త్రాగడానికి మొగ్గు చూపుతారు, ఇది జీర్ణక్రియలను పూర్తిగా చంపేస్తుంది. ఇది మన శరీరంలో జీర్ణంకాని ఆహారం పేరుకుపోవడం, గుండె వైఫల్యం, మధుమేహం మరియు ఊబకాయం వంటి తీవ్ర పరిస్థితులకు కారణంగా మారుతుంది. అందువల్ల, మన జీవితంలో నీరు ఒక ముఖ్యమైన భాగంగానే కాకుండా కొన్ని పరిమితులతో కూడుకుని ఉంటుందని గుర్తుంచుకోవలసి ఉంటుంది. మరియు రోజులో 8 లీటర్ల కంటే తక్కువ నీటిని సేవించరాదని చెప్పబడుతుంది. అయితే దేనికైనా ఒక సమయం, సందర్భం ఉంటాయని మరచిపోకూడదు.

# ప్రసవానంతరం ప్రశాంతంగా...

శిశువుకు జన్మనివ్వడం అనేది కేవలం శారీరక విషయమేమీ కాదు. అది స్త్రీ మనసును అమితంగా ప్రభావితం చేసే అంశం. సహజంగా ప్రసవం అనేది ఎక్కువ మందిలో ఆనందోద్వేగాన్ని నింపుతుంది. కానీ కొంత మందిలో అది కొన్ని మానసిక సమస్యలకు కూడా కారణం అవుతుంది. ఈ ప్రసవానంతర సమస్యలు (పోస్ట్‌పార్టమ్ బ్లూస్) ఒక్కొక్కరిలో ఒక్కో లక్షణంతో బయటపడుతుంటాయి. ఈ కారణంగా కొందరు తీవ్రమైన డిప్రెషన్‌కు గురయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇందుకు గల కారణాలేమిటో ఇప్పటి వరకూ అంత స్పష్టంగా తెలియదు గానీ, ప్రసవించగానే ప్రొజెస్టరాన్ హార్మోన్ నిల్వలు భారీగా పడిపోవడం ఒక ప్రధాన కారణం అన్నది ఎండోక్రినాలజిస్టుల అభిప్రాయం. అయితే బిడ్డకు చనుబాలు



ఇస్తున్నప్పుడు ప్రొలాక్టిన్ విడుదల కావడంతో ఆమె మనసు శాంతించే అవకాశాలు ఉంటాయి. మందులు లేకుండానే రుగ్మత నుంచి బయటపడేలా చేసే ఒక సహజ మార్గమిది. అయితే ఈ ప్రయోజనం అందరికీ ఉండదు. మిగతా కొందరిలో వివిధ ప్రతికూల లక్షణాలు కనిపిస్తాయి. వాటిల్లో ఆకలి తగ్గిపోవడం, నిద్రలేమి, ఏకాగ్రతా లోపాలు, ఆత్మన్యూనతా భావం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ పరిస్థితిలో మానసిక వైద్యులు యాంటీడిప్రెషంట్లు, ట్రాంక్విలైజర్లు సూచిస్తుంటారు. పైన పేర్కొన్న లక్షణాలతో పాటు కొందరిలో నిరంతరమైన ఆందోళన, అసహనం, ఒళ్లంతా చెమటలు పట్టడం, మగతగా ఉండడం, గుండెదడ, కండరాలు బిగుసుకుపోవడం వంటివి కూడా కనిపిస్తాయి. ఈ స్థితిలో మానసిక వైద్యచికిత్సలు అవసరమైతే కౌన్సెలింగ్ కూడా ఇప్పించాలి. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు కూడా కొన్ని విధులు నిర్వహించాలి. ముఖ్యంగా....

మెలో ఉన్న లక్షణాలన్నీ ప్రసవానంతర రోజుల్లో అందరిలోనూ కనిపించేవేనని చెప్పాలి. అదే సమయంలో అవన్నీ తాత్కాలికమేనని, శరీరం కాస్త శక్తి పుంజుకోగానే అన్నీ సర్దుకుంటాయని కూడా చెప్పాలి.

భర్త లేదా ఇతర కుటుంబ సభ్యులు ప్రతి విషయంలోనూ చేదోడుగా ఉండాలి. అలా ఉన్నవారిలో ఈ సమస్యలు చాలా తక్కువగానే ఉంటాయి. ప్రత్యేకించి పాప ఆలనాపాలనా అంతా తల్లిపైనే వదిలేయకుండా, ఇంట్లో వాల్లే అవన్నీ చూసుకోవాలి.

పిల్లల పోషణలో బాగా అనుభవం ఉన్న మహిళలు సాధ్యమైనంత ఎక్కువ సమయం ఆమెతో ఉండే ఏర్పాట్లు చేయాలి. ఈ స్థితిలో దూర ప్రయాణం గానీ, కొత్త ఉద్యోగాలకు లేదా కొత్త ప్రదేశాలకు తీసుకువెళ్లడంగానీ చేయకూడదు. విశ్రాంతి సమయాన్ని బాగా పెంచాలి. ఆ సమయంలో పిల్లలు ఆమెను ఇబ్బంది పెట్టకుండా చూడాలి.

ఎప్పుడూ ఒంటరిగా ఉంచకూడదు. రిలాక్స్ అయ్యే అవకాశాలు పెంచడంతో పాటు, ఆమె తన ఆత్మీయులను కలిసే అవకాశం కలిగించాలి. ఒక శిశు వైద్యుడు, ఒక మానసిక వైద్య నిపుణుడు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేసుకోవాలి.

# ఇవి తింటే బరువు పెరగరట..?

మామూలుగా ఏవి ఎక్కువగా తింటే బరువు పెరుగుతారన్న విషయం చాలా మందికి తెలిసే ఉంటుంది. కానీ బరువును తగ్గించే ఆహారపదార్థాలేమిటన్న విషయం చాలా మందికి తెలియకపోవచ్చు ఆరు రకాల ఆహారాల వల్ల బరువు పెరగరని నిపుణులు చెబుతున్నారు. ఉడికించిన కోడిగుడ్డు తింటే బరువు తగ్గుతారట! దీనిలోని ల్యూసిన్ అనే అమైనో యాసిడ్ బరువు తగ్గించడానికి సహాయపడుతుందట. అలాగే దానిమ్మ గింజలు ఎన్ని తిన్నా మంచిదే అని చెబుతున్నారు నిపుణులు. కొన్ని గింజలు తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ కలిగి ఆహారం తీసుకోవలన్న కోరిక నశిస్తుందట! ఇక ఆహార పదార్థాల తయారీకి ఆలివ్ ఆయిల్ ఉపయోగిస్తే మంచిదని వారు చెబుతున్నారు. ఈ నూనెలోని మోనో శాచ్యురేటెడ్ ఫ్యాటీ



యాసిడ్స్ చెడు కొల్రెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను కాపాడతాయి. కాబట్టి బరువు పెరిగే సమస్యే లేదు.

చేపల్లో కొవ్వు ఉండదు. అందుకే క్యాలరీలు చాలా తక్కువ. కాబట్టి మాంసాల జోలికి పోకుండా వీలైనంత ఎక్కువగా చేపలు తింటే నాన్ వెజ్ తిన్న ఫీలింగూ ఉంటుంది, బరువూ పెరగరు. పచ్చని కాయగూరలు, ఆకుకూరల్లో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండినట్టు అనిపిస్తుందట. కాబట్టి ముదురు ఆకుపచ్చ రంగుల్లో ఉండే కూరగాయలను ఎక్కువగా తింటే బరువు పెరగరు. వెజిటబుల్ సూప్స్ వల్ల కూడా క్యాలరీలు పెద్దగా పెరగవు. పైగా భోజనం ముందు వాటిని తాగితే కడుపు నిండినట్టు అనిపించి ఎక్కువ తినం.

# జిమ్ రూల్స్

**జిమ్‌కి వెళ్లి వ్యాయామం చేయటం మీదే దృష్టి పెడతాం. కానీ అందుకోసం వేసుకోవలసిన దుస్తులు, షూ గురించి పెద్దగా పట్టించుకోం. కానీ వ్యాయామం సౌకర్యంగా ఉండాలన్నా, వ్యాయామం వల్ల శారీరక సమస్యలు తలెత్తకుండా ఉండాలన్నా జిమ్ డ్రస్సింగ్‌లో కొన్ని నియమాలు పాటించాలి. అవేంటంటే...**


**షూ:** సింపుల్ వర్కవుట్‌కి ఉపయోగపడే బేసిక్ రన్నింగ్ షూస్ వేసుకోవాలి. వ్యాయామం చేసే సమయంలో కాలి కీళ్లు దెబ్బతినకుండా ఉండాలంటే మేలు రకం స్పోర్ట్స్ షూ వేసుకోవటం తప్పనిసరి.

**హుడీ:** హుడీ వేసుకోవటం అలవాటున్నా లేకపోయినా అప్పుడప్పుడూ వేసుకుని వ్యాయామం చేస్తూ ఉండాలి. ఇది వేసుకుని వ్యాయామం చేయటం వల్ల చమట ఎక్కువగా పట్టి అదనపు కిలోలు తరుగుతాయి.

**చమట పీల్చుకునే టీషర్ట్:** ట్రైనింగ్ టీషర్ట్స్ ఎంచుకోవాలి. వ్యాయామం చేయటం వల్ల చమట పట్టి, ఆ చమటతో టీషర్ట్ తడిసిపోతే... అలాగే వర్కవుట్ చేయటం మనతోపాటు పక్కనున్నవాళ్లకూ అసౌకర్యంగా ఉంటుంది. కాబట్టి స్వెట్ రెసిస్టెంట్ మెటీరియల్‌తో తయారైన టీషర్ట్‌నే వేసుకోవాలి.

**ఫిట్‌నెస్ ట్రాకర్:** ఫిట్‌నెస్ గురించి అప్ టు డేట్ ఉండాలంటే ఫిట్‌నెస్ ట్రాకర్ ధరించాలి. గుండె కొట్టుకునే వేగం, ఖర్చయ్యే కెలోరీల లెక్క తెలియటం కోసం జిమ్‌కి వెళ్లేటప్పుడు ఫిట్‌నెస్ ట్రాకర్‌ని వెంట తీసుకెళ్లండి.

**తాజా సాక్స్:** వారం మొత్తానికి సరిపడా ఏడు జతల సాక్స్ ఉంచుకోవాలి. రోజూ సాక్స్ మారుస్తూ ఉంటే అవి దుర్వాసన రాకుండా



ఉంటాయి. పాదాలకు ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉంటుంది.




## సినిమాను 15 ఏళ్ల క్రితమే

# ఫిక్స్ చేశాం...

### రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్

నిర్మాత కె.ఎల్ నారాయణ రాజమౌళిదర్శకత్వంలో మహేష్‌బాబు హీరోగా 'ఎస్‌ఎస్‌ఎంబీ 29 చిత్రాన్ని



నిర్మిస్తున్నారు. 'హలో బ్రదర్', 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు', 'సంతోషం' వంటి హిట్ చిత్రాలను నిర్మించిన ఆయన సుదీర్ఘ విరామం తర్వాత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో ఓ సందర్భంలో మహేష్, రాజమౌళి కలయికలో భారీ బ్జడెట్ చిత్రం చేయబోతున్నాం అని వెల్లడించారు కానీ అంతకుమించి ఆ సినిమా గురించి ఎక్కడా నోరు మెదపలేదు. తాజాగా ఆయన ఓ వేదికపై రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన మాట నిలబెట్టుకున్నారని నిర్మాత కె.ఎల్. నారాయణ అన్నారు. ఎస్‌ఎస్‌ఎంబీ 29 చిత్రాన్ని వాళ్లే స్వయంగా ప్రకటించి, పనిపై ఉన్న నిబద్ధతను చాటారని కొనియాడారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఉద్దేశపూర్వకంగా నిర్మాతగా విరామం తీసుకోలేదన్నారు. రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్ సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం. ఇప్పుడు వాళ్లిద్దరి క్రేజ్ మరో స్థాయిలో ఉంది. అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి నాకు సినిమా చేస్తున్నారు. నేను చెప్పకపోయినా 'దుర్గా ఆర్ట్స్ బ్యానర్'లో మూవీ తీయనున్నట్లు వాళ్లే ప్రకటించారు. అందుకు వాళ్లకి కృతజ్ఞుడిని. రాజమౌళికి హాలీవుడ్ నుంచీ ఆఫర్లు వచ్చాయి. వాటిని కాదనుకుని నా కోసం సినిమా చేస్తున్నారు. రెండు నెలల నుంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. నిర్మాతలు కథా చర్చల్లో పాల్గొనరు అనే మాట ఇండస్ట్రీలో ఎక్కువ వినిపిస్తుంటుంది. అది అందరి విషయంలో నిజం కాదు. రాజమౌళి ప్రతి విషయాన్ని నిర్మాతలతో పంచుకుంటారు. పేపర్ వర్క్ చేస్తున్నప్పుడే క్లారిటీ ఉండడం మంచిదనే ఉద్దేశంతో ఏమైనా సందేహం ఉంటే చెప్పమని అడుగుతారు. చిన్న పాయింట్‌నీ కూడా ఆయన ఎంత క్షుణ్ణంగా పరిశీలిస్తారో దగ్గర ఉండి గమనించా. పాత్రకు తగ్గట్టు మహేశ్ తనని తాను మలుచు కుంటున్నారు. ఆగస్టు లేదా సెప్టెంబరులో చిత్రీకరణ ప్రారంభమవుతుంది. ఆస్కార్ విన్నింగ్ చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత వస్తున్న చిత్రం కాబట్టి ఆ అంచనాలను దృష్టిలో పెట్టుకునే ప్రణాళిక చేసుకున్నాం. స్టోరీ బాగుంది. బ్జడెట్‌ని ఇంకా డిసైడ్ చేయలేదు. ప్రొడక్టుకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.

# హరిహరవీరమల్లు టీజర్ విడుదల

### క్రిష్ స్థానంలో జ్యోతికృష్ణ డైరెక్షన్



పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' తొలిసారి నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం మొదలైంది. మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఏఎమ్ రత్నం నిర్మాతగా ఈ చిత్రం ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. సినిమా ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావొస్తున్నా... ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కారణం పవన్ జనసేన పార్టీ పనుల్లో నిమగ్నం కావడం, ప్రచారంలో బిజీ కావడం. దర్శకుడు క్రిష్ మాత్రం మూడేళ్ల ఇదే ప్రాజెక్ట్ మీద ఉన్నారు. ఇంకా లేట్ అవుతున్న నేపథ్యంలో ఆ గ్యాప్‌లో క్రిష్ అనుష్కాశెట్టితో ఓ సినిమా మొదలుపెట్టారు. తాజాగా గురవారం 'ధర్మం కోసం యుద్ధం - 2024' అనే ట్యాగ్‌లైన్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రం అప్‌డేట్ ఇస్తూ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో చిన్న మార్పు కనిపించింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పక్కన మరో దర్శకుడి పేరు వచ్చి చేరింది. ఎ.ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పేరు దర్శకత్వ విభాగంలో చేరింది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ కూడా ఇచ్చింది. 'ఎనక్కు 20 ఉనక్కు 18', 'నీ మనసు నాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి చిత్రాలను తెరకెక్కించిన జ్యోతికృష్ణ పలు చిత్రాలకు రచయితగా కూడా పనిచేశారు. 'ఆ అనుభవంతో ఆయన 'హరిహర వీరమల్లు' చిత్రం మిగతా షూటింగ్‌ను, నిర్మాణానంతర కార్యక్రమాలను క్రిష్ పర్యవేక్షణలో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. అంతే కాదు ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. క్రిష్ మరో సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. క్రిష్ పర్యవేక్షణలో జ్యోతికృష్ణ మిగతా భాగాన్ని ఏ విధంగా తెరకెక్కిస్తాడనే చర్చ మొదలైంది ఇప్పుడు. నిధీ అగర్వాల్ కథానాయికగా, బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## నేడు విడుదలవుతున్న

# ఆ ఒక్కటీ అడక్కు



అల్లరి నరేశ్ హీరోగా మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఫరియా అబ్దుల్లా కథానాయిక. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా మే 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడివి శేష్ అతిథిగా హాజరయ్యారు. 'డైరెక్టర్‌గా మల్లికి ఇది తొలి సినిమా. నేను ఇప్పటివరకు 32మంది దర్శకులతో వర్క్ చేశాను. వాళ్లందరూ రిలీజ్‌కు ముందు ఒత్తిడి గురయ్యేవారు. కానీ, మల్లి మాత్రం నవ్వుతూ ఉన్నారు. అలా ఉండడం చాలా గ్రేట్. నిర్మాత ఖర్చు విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఫరియా అబ్దుల్లాతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఆమె ఉన్నత స్థానాలకు వెళ్లాలి. 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా అందరినీ నవ్విస్తుంది. పెళ్లికాని వాళ్లు, సంబంధాలు వెతుకుతున్న వాళ్లు అందరూ ఈ చిత్రం చూడాలి. పెళ్లి పేరుతో జరుగుతోన్న మోసాలను ఇందులో చూపించాం. మీ అందరూ కూడా తెలుసుకోవాలి. మే3 థియేటర్‌కు వచ్చి సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అని అల్లరి నరేశ్ కోరారు. అడివి శేష్ మాట్లాడుతూ..'నరేశ్ నాకు మంచి ఫ్రెండ్. నా మొదటి సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆయనే గెస్ట్‌గా వచ్చారు. నరేశ్ అంటే నాకు ఇంట్లో వాళ్లతో సమానం. ఫరియా అబ్దుల్లా మంచి అమ్మాయి. ఈ చిత్రబృందంలో చాలామంది నా కెరీర్ ప్రారంభంలో సపోర్ట్ చేశారు. అందుకే ఈ సినిమా నాకూ ప్రత్యేకమైనది. ఈ చిత్రం ప్రేక్షకాదరణ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు.





# టిల్లూ క్యూబ్‌లో పూజా హెగ్డే


అగ్ర కథానాయిక పూజాహెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస పరాజయాలతో ఈ భామ కెరీర్ సాగుతున్నది. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి కుటుంబ సభ్యులతో విరామ సమయాల్ని గడుపుతున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగు ఇండస్ట్రీ నుంచి ఈ అమ్మడు ఓ గుడ్‌న్యూస్‌ను అందుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలు యువతరంలో మంచి ఆదరణ దక్కించుకున్నాయి. టిల్లు పాత్రలో హీరో సిద్ధు జొన్నలగడ్డ తనదైన మేనరిజమ్స్, హైదరాబాదీ కామెడీతో ఆకట్టుకున్నారు. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'టిల్లు క్యూబ్' తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే.


# ఈ యేడు బడా సినిమాల సందడి

### లైన్‌లో కల్కి, పుష్ప, దేవర,గేమ్ ఛేంజర్‌లు







ఈ సంవత్సరం నాలుగు పెద్ద సినిమాలు విడుదల కానున్నాయి. అవి ఒక్క తెలుగులోనే కాకుండా మిగతా భాషల్లో కూడా విడుదలవుతున్నాయి. ఈ నాలుగు సినిమాల్లో రెండు సినిమాలు విడుదల తేదీలు, ప్రచారాలు అప్పుడే మొదలు పెట్టేసారు. ఇంకో రెండు సినిమాలు ఇంకా చిత్రీకరణ దశలోనే వున్నాయి, కానీ ఆ రెండు సినిమాలు కూడా ఈ సంవత్సరమే విడుదలవుతున్నాయి. ఈ నాలుగు సినిమాలకి పెట్టిన బ్జడెట్ వీటిపై వచ్చే వ్యాపారాలు సుమారు రూ. రెండువేల కోట్లకి పైగా ఉంటుందని ట్రేడ్ విశ్లేషకుల అభిప్రాయం. ఇంతకీ ఈ నాలుగు సినిమాలు ఏవంటే, ముందుగా జూన్ 27 న విడుదలవుతున్న 'కల్కి 2898 ఏడి'. ఇందులో ప్రభాస్ కథానాయకుడు కాగా, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటాని, ఇంకా చాలామంది నటీనటులు వున్నారు. ఇది ఒక సైన్స్ ఫిక్షన్ కథ అని చెపుతున్నారు. నాగ్ అశ్విన్ దర్శకుడు కాగా, అశ్విని దత్ నిర్మాత. ఈ సినిమాకి సుమారు రూ. 600 కోట్లు బడ్జెట్ అయిందని వార్తలు వస్తున్నాయి. ఇక రెండో సినిమా 'పుష్ప 2: ది రూల్'. ఇది ఆగస్టు 15న విడుదలవుతోంది. అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ దర్శకుడు. ఇది 'పుష్ప: ది రైజ్' అనే సినిమాకి సీక్వెల్ గా అంటే రెండో భాగంగా వస్తోంది. ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి. ఈ సినిమా ఓటిటి హక్కులు నెట్ ఫ్లిక్స్ ఇప్పటికే రూ.275 కోట్లకి తీసుకుందని వార్తలు వచ్చాయి. అలాగే ఈ సినిమా హిందీ హక్కులు అనిల్ తడాని రూ. 200 కోట్లకు తీసుకున్నారని ఇంకో వార్త కూడా వచ్చింది. ఈ సినిమా మొదటి భాగం హిందీలో సుమారు రూ.125 కోట్ల వ్యాపారం చేసింది కాబట్టి, ఇప్పుడు రెండో భాగం అంతకన్నా ఎక్కువ చేస్తుందని నమ్ముతున్నారు. మూడో సినిమా జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర' సినిమా. బాలీవుడ్ నటి, శ్రీదేవి బోనీ కపూర్ ల కుమార్తె జాన్వీ కపూర్ ఇందులో కథానాయిక. కొరటాల శివ దర్శకుడు. ఈ సినిమా రెండు భాగాలుగా వస్తోంది, ఇందులో మొదటి భాగం ముందుగా అనుకున్న తేదీ ప్రకారం అయితే ఈపాటికి విడుదలైపోవాలి, కానీ కొన్ని అనివార్య కారణాల వలన ఈ సినిమా విడుదల దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 10 కి వాయిదా వేశారు. ఆర్‌ఆర్‌ఆర్' సినిమా తరువాత ఎన్టీఆర్ చేస్తున్న పాన్ ఇండియా సినిమా ఇదే. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఇందులో ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా విడుదలకి ఇంకా చాలా సమయం వున్నా, ఇది ఎన్టీఆర్ కి ఒక ప్రతిష్టాత్మక చిత్రంగా వుండబోతోంది. తెలుగులో కాకుండా పాన్ ఇండియా లెవెల్లో అతని స్టామినా ఏంటో ఈ సినిమా ద్వారా నిరూపితం అవుతుంది కాబట్టి, ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇక నాలుగో సినిమా రామ్ చరణ్, దర్శకుడు శంకర్ ల కలయికలో వస్తున్న 'గేమ్ చేంజర్'. ఈ సినిమా విడుదల తేదీ ఇంకా ప్రకటించలేదు, కానీ ఈ సంవత్సరమే విడుదలవుతుందని మాత్రం అంటున్నారు.


ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టి రెండు సంవత్సరాలకి పైగా అవుతున్నా ఇంకా జరుగుతూనే వుంది. ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయిక, కాగా ఈ సినిమాలో అంజలి, జయరాం, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, సునీల్ ఇలా చాలామంది నటీనటులు వున్నారు. శంకర్ ఈ సినిమాతోపాటుగా కమల్ హాసన్ ప్రధాన పాత్ర పోషిస్తున్న 'భారతీయుడు 2' సినిమాకూడా చిత్రీకరణ చెయ్యాల్సి రావటంవలన ఈ సినిమా చిత్రీకరణలో జాప్యం జరిగింది అని అంటున్నారు. ఈ సినిమాకి నిర్మాత దిల్ రాజు, అతని నిర్మాణంలో చిత్రీకరణ కోసం చాలా ఎక్కువ సమయం తీసుకున్న సినిమా ఈ 'గేమ్ చేంజర్' మాత్రమే అని అంటున్నారు. ఈ సినిమా బ్జడెట్ సుమారు రూ.300 కోట్లు ఉండొచ్చు అని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా వ్యాపారం ఇంకా ముగియలేదని, ఈ సినిమా విడుదల తేదీ ఖరారైతే అప్పుడు వ్యాపారలావాదేవీలు పూర్తవచ్చు అని అంటున్నారు. ఈ నాలుగు పెద్ద సినిమాలు ఈ సంవత్సరమే విడుదలవుతున్నాయి, ఈ సినిమాలపై వేలకోట్ల రూపాయల వ్యాపారం జరగబోతోంది. అలాగే పరిశ్రమ మనుగడ కూడా ఈ నాలుగు సినిమాలపై వుంది.

## ఎపిలో పెరుగుతున్న ఎండలు
## పోలింగ్ సమయం పెంచాలని టిడిపి వినతి

**అమరావతి,మే2(వెలుతురు):**
ఈ వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని పెంచాలని టిడిపి కూటామి ఇసిని కోరింది. అత్యధిక ఉష్ణోగ్రతలతో కొన్ని రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోంది. అసలు ఇంటి నుంచి బయట అడుగుపెట్టాలంటనే ప్రజలు హతలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే.. పోలింగ్ సమయాల్లో మార్పులు చేయాలని తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్ర రికార్డ్ స్థాయిలో ఉంటోందని.. ఆ టైంలో ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదని,
దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ సమయంలో మార్పులు చేయాలని టీడీపీ అభ్యర్థించింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి టీడీపీ రాజ్యసభ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ లేఖ రాశారు. ఈ వేసవి కాలంలో రాష్ట్రంలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉందని, ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటింగ్ సమయాన్ని పెంచాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్ సమయాన్ని మరో గంటల పెంచాలని కోరారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఇప్పటికే తెలంగాణలో ఓటింగ్ సమయాన్ని పెంచారని, అదే తరహాలో ఏపీలో కూడా సమయం పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఓటింగ్ శాతాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని, ఓటింగ్ సమయాన్ని పెంచాల్సిందిగా తన లేఖలో కనకమేడల కోరారు. ఇదిలావుండగా.. ఏపీలో మే 13వ తేదీన 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు గాను ఎన్నికలు జరగనున్నాయి.

## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్
### అభివృద్ధి బిఆర్ఎస్‌లోనే సాధ్యం: బాజిరెడ్డి

**నిజామాబాద్,మే2(వెలుతురు):**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కానీ నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని బాజిరెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భజలాలలు పెరిగాయ న్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు.



కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు.
అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు. ప్రజలను అబద్దాలతో ఆగంచేసే కాంగ్రెస్, బీజేపీ కావాలా.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించు కోవాలని సూచించారు.

## ఎన్నికల వేళ ముమ్మరంగా తనిఖీలు
### నగరంలో భారీగా మద్యం పట్టివేత

**హైదరాబాద్,మే2(వెలుతురు):** ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్ సీపీ నిర్దిష్టమైన సూచనల మేరకు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎస్‌వోటీ పోలీసులు, వివిధ పోలీసు స్టేషన్ల సిబందితో కలిసి నిఘా పెట్టారు.
ఈ క్రమంలో నిబంధనలు అతిక్రమించి రవాణా అవుతున్న 37 లక్షల విలువగల నాలుగువేల లీటర్స్ మద్యం పోలీసులకు చిక్కింది. మొత్తం మూడు ప్రాంతాల్లో మద్యంతో పాటు నగదును పోలీసులు పట్టుకున్నారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.21,53,470 విలువగల 2597.88 లీటర్ల మద్యం పట్టుబడింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేట్ బషీరాబాద్ పీఎస్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.15,46,340 విలువగల 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు.ఎస్‌వోటీ బాలానగర్ టీం, కేపీహెచ్‌బీ పోలీసులు రేడియంట్ మనీ లాజిస్టిక్ వాహనంలో నిబంధనలు అతిక్రమించి ఎటువంటి క్యూఆర్ కోడ్ లేకుండా తరలిస్తున్న రూ.1,24,626 నగదును పోలీసులు పట్టుకున్నారు.

## కొండగట్టులో అనధికారికంగా సెక్యూరిటీ
### మాజీ ఇవో తదితరులకు కలెక్టర్ మెమో

**జగిత్యాల,మే2(వెలుతురు):**
జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న క్షేత్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా 11 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను నియమించి, జీతాలు చెల్లించిన విషయంపై కలెక్టర్ యాస్మిన్ భాష సీరియస్ అయ్యారు. సొసైటీ లేదా ఏజెన్సీల ద్వారా సెక్యూరిటీ గార్డుల సేవలను వినియోగించుకోవాల్సి ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోలేదు. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా సెక్యూరిటీ గార్డులను నియమించి 2023 ఏప్రిల్ నుంచి 2023 డిసెంబర్ దాకా జీతాలు చెల్లించారు. ఈ విషయాన్ని గుర్తించిన కలెక్టర్ యాస్మిన్‌భాష గతంలో ఈవోగా పనిచేసిన వెంకటేశంతో పాటు ఇద్దరు పర్యవేక్షకులకు మెమోలు జారీ చేశారు. అయితే ఈవోతోపాటు పర్యవేక్షకులు తమ వివరణ ఇచ్చినప్పటికీ సంతృప్తి చెందని కలెక్టర్, వారిపై చర్యలకు ఉపక్రమించారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఈ వ్యవహారానికి సంబంధించిన నివేదికను దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్‌కు ఇటీవలే పంపించారు. ఇప్పటికే ఆలయ నిధులను పక్కదారిపట్టిన విషయంలో పలువురి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా సెక్యూరిటీ గార్డుల వ్యవహారం బయటికిరావడం, చర్యలు తీసుకోవాలంటూ దేవాదాయ కమిషనర్‌కు కలెక్టర్ నివేదించడంతో ఆలయ ఉద్యోగుల్లో గుబులు మొదలైంది.

## కాటేడాన్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత
### పక్కా సమాచారంతో పోలీసుల దాడి

**రంగారెడ్డి,మే2(వెలుతురు):**
జిల్లాలో ఎక్సైజ్ పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో రైడ్ చేశారు. ఈ రైడ్ లో భారీగా డ్రగ్స్ ను గుర్తించి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ లోని బాబూల్ రెడ్డి నగర్ లో ఓ గోదాంలో డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నట్టు పోలీసులకు పక్కా సమాచారం అందింది. విషయం తెలుసుకున్న శంషాబాద్ ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేశారు. ఈ తనిఖీల్లో రూ. 1 కోటి 60 లక్షల విలువ చేసే నల్ల మందు గుర్తించారు. కాటేదాన్ అడ్డాగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు నిర్ధారించారు. రాజస్థాన్ నుండి హైదరాబాద్‌కు నల్ల మందు స్మగ్లింగ్ చేస్తున్నట్టు గుర్తించారు. నల్ల మందును వివిధ బ్రాండ్స్ కు సంబంధించిన కవర్స్ లో ప్యాకింగ్ చేసి రాష్ట్రం అంతా సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఇద్దరు అరెస్ట్ కాగా వారి వద్ద నుండి ఓ బోలెరో వాహనం, 10 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. డ్రగ్స్ పై మరింత దర్యాప్తు చేస్తామని అన్నారు.

# ఏపీలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు
### మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
### అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు
### ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
### రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

**అమరావతి,మే2(వెలుతురు):**
ఏపీలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఒకే విడతలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా అన్ని రకాలా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకో వచ్చున్నారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు ఉందని.. వీరి కోసం మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన కేసుల్లో మొత్తం 864 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని తెలిపారు. జనవరి నుంచి ఈ రోజు వరకు 382 కోట్ల రూపాయలు సీజ్ చేశామని వివరించారు. రాష్ట్రంలో 14 నియోజకవర్గాల్లో పోలింగ్‌ను పూర్తిగా వెబ్ కాస్టింగ్ చేయడంతో పాటు అక్కడ భద్రతా కోసం ఎక్కువగా కేంద్ర బలగాలను వినియోగించబోతున్నా మని తెలిపారు. ఏపీలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. అందులో పురుష ఓటర్లు 2,03,39,851 కాగా



మహిళా ఓటర్లు 2,10,58,615 ఉన్నట్లు తెలిపారు. ఓటర్లు తమ పరిధిలోకి వచ్చిన ఎలాంటి కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన అంశాన్నైనా సివిజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ఈ ప్రత్యేక యాప్‌లో కంప్లైంట్ ఇచ్చిన గంటల వ్యవధిలో చర్యలు తీసుకుంటామన్నారు.
రాష్ట్రంలో 65,707 మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లకు అవకాశం కల్పిస్తాం. ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు.
రాష్ట్రంలో 224 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం ఈసీకి ప్రతిపాదనలు పంపాం. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 16,345 ఫిర్యాదులు అందాయి. డబ్బు, మద్యం పంపిణీపై 200 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 10,403 ఫిర్యాదులు కచ్చిత మైనవి కావడంతో పరిష్కరించాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 864 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎన్నికల సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మృతి చెందగా, 156 మందికి గాయాలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 150 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం.
ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.203 కోట్ల సొత్తు సీజ్ చేశాం' అని సీఈవో తెలిపారు.

# ఐదేళ్ల పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాం

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జగన్ పాలన
### అధికారంలోకి వచ్చాక మరింత సమర్థంగా కార్యక్రమాలు
### స్టార్ క్యాంపెయినర్లతో ఇంటింటి ప్రచారాం: సజ్జల

**అమరావతి,మే2(వెలుతురు):**
ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయటంలో భాగంగా ఃజగన్ కోసం సిద్ధంః పేరుతో నూతన కార్యక్రమానికి తమ పార్టీ తరపున శ్రీకారం చుట్టామని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటికే ఃసిద్ధంః పేరిట బహిరంగ సభలు, ఃమేమంతా సిద్ధంః పేరుతో బస్సు యాత్రలను తమ పార్టీ అధినేత, సిఎం వైఎస్ జగన్ పార్టీ క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైసిసి ప్రభుత్వ పాలన ఈ ఐదేళ్లకాలంలో సాగిందన్నారు. రాబోయేకాలంలో తిరిగి ప్రభుత్వ పగ్గాలు చేపట్టడం ద్వారా సమర్థవంతమైన, దీనికంటే మరింత మెరుగైన పరిపాలన అందిస్తామన్నారు. సిఎం వైస్ జగన్ ఆవిష్కరించిన వైసిపి మేనిఫెస్టోలో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామనేది సవివరంగా తెలియజేశామన్నారు. వైసిపి మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా ఃజగన్ కోసం సిద్ధంః కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తాజాగా పార్టీ అధ్యక్షులు, సీఎం జగన్ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను



వైయస్ఆర్‌సీపీ స్టార్ క్యాంపెయినర్లతో కలిసి నేతలు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గనున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా.. ఇప్పటికే 2019 మేనిఫెస్టోలోని వాగ్దానాలను 99 శాతం నెరవేర్చి ప్రజల్లో స్థిరమైన నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఏర్పరుచుకున్న వ్యక్తి సీఎం జగన్ అని చెప్పారు. గురువారం నుంచి చేపట్టబోయే ఃజగన్ కోసం సిద్ధంః కార్యక్రమం ద్వారా స్టార్ క్యాంపెయినర్లు, పార్టీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లి వివరించనున్నారని వెల్లడించారు. ఏపీలో గత ఐదేళ్లలో 87 శాతం పేదలకు పథకాలు అందాయని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. 2019-24 మధ్య అమలు చేసిన సంక్షేమం.. ఈ దఫా అధికారంలోకి వస్తే కొనసాగిస్తామని సీఎం జగన్ చెప్పారో వాటిని వివరిస్తారు. గురువారం నుంచి అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యిందన్నారు. ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఏం చేయబోతుందనేది తెలియజేసేందుకు క్యాలెండర్ రూపంలో మేనిఫెస్టోను ఇంటింటికీ అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం వివరాలు ఆ క్యాలెండర్‌లో పేర్కొన్నామన్నారు. చంద్రబాబులాగా మేనిఫెస్టోను పక్కన పడేసే విధంగా కాకుండా.. ఒక ప్రామాణికంతో రికాడడ్‌గా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. తమ మేనిఫెస్టో హామీలను అమలు చేయకపోతే నిలదీసే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ తరఫున 12 మంది స్టార్ క్యాంపెయినర్లను ఎంపిక చేశామన్నారు. వివిధ సామాజిక వర్గాల నుంచి వీళ్లను ఎంపిక చేసి ఈసీకి అందజేశామని సజ్జల తెలిపారు. ఇతర పార్టీలకు ఉన్నట్లు వైయస్ఆర్సీపీకి సినీ హిరోలు స్టార్ క్యాంపెయినర్లుగా లేరని, పేదలే వైసీపీ స్టార్ క్యాంపెయినర్లని, వివిధ పేద వర్గాలనుంచి 12 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ 12 మంది పేర్లు ఈసీకు కూడా సమర్పించినట్లు వెల్లడించారు.

# హత్యా నిందితుడికే మళ్లీ పట్టం కడదామా..

### వివేకాను చంపిదెంవరో అందరికీ తెలుసు
### జగన్ హంతకుడికే అండగా ఉంటే ఎలా
### ప్రచారంలో వైఎస్ షర్మిల ప్రశ్నలు

**కడప,మే2(వెలుతురు):**
ఎన్నికల ప్రచారంలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళు న్నారు. తన సోదరుడు, సీఎం జగన్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. పెద్దముడియం మండలం సుద్ధపల్లి గ్రామం నుంచి గురువారం ప్రచారం ప్రారంభించారు. రాముడికి లక్ష్మణుడు ఎలాగో తన తండ్రి వైఎస్ఆర్‌కు వివేకా అలా ఉండేవారని వివరించారు. హత్యా నిందితుడికి మళ్ళీ ఎందుకు పట్టం కట్టాలని వైఎస్.షర్మిల ప్రశ్నించారు. గురువారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎపిసిసి చీఫ్, కడప ఎంపి అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దముడియం మండలం సుద్ధపల్లి గ్రామం నుంచి ప్రచారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైఎస్.షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాముడికి లక్ష్మణుడు ఎలాగో వైఎస్ఆర్ కి వివేకా అలా ఉండేవారని చెప్పారు. వివేకా చనిపోయి 5 ఏళ్లు అయ్యిందని.. ఆయన్ను చంపేశారు..హత్య చేశారు అని, గొడ్డలితో 7 సార్లు అతి క్రూరంగా నరికి హత్య చేశారని తెలిపారు. ఎముకలు, మెదడు బయటకు వచ్చేలా నరికి చంపారని, ఎవరు చంపారో అందరికీ తెలుసునని అన్నారు. సిబిఐ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అవినాష్ రెడ్డి నిందితుడు అని అన్ని సాక్ష్యాలు ఉన్నాయన్నారు. ఇవి తాము చెబుతున్నది కాదు అని, సిబిఐ దగ్గర ఉన్న ఆధారాలు అని చెప్పారు. చంపించిన వారికి, చంపిన వారికి ఈరోజుకి శిక్ష లేదని, చనిపోయింది వైఎస్ఆర్ తమ్ముడు అని అన్నారు. హంతకులను కాపాడుతున్నది జగన్ మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని చూస్తే కర్నూల్ లో కర్ఫ్యూ పెట్టారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అరెస్ట్ కాకుండా జగన్ రెడ్డి అడ్డం పడ్డారని
ఆరోపించారు. ఎందుకు హంతకులను వెనకేసుకు వస్తున్నారు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని షర్మిల అడిగారు. హత్య




జరిగినప్పుడు సిబిఐ విచారణ కావాలని అడిగారనీ.. అధికారంలో వచ్చాక సిబిఐ విచారణ వద్దు అన్నారని ? సిబిఐ విచారణ అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారు ? అని ప్రశ్నించారు. హత్యా నిందితుడికి మళ్ళీ ఎందుకు పట్టం కడుతున్నారు ? అని అడిగారు. అధికారం అడ్డుపెట్టా అవినాష్ రెడ్డిని కాపాడుతున్నారు ? ఇది అన్యాయం.. అక్రమం.. ఇది అధర్మం? అని అన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు తాను నిలబడ్డానన్నారు. తాను వైఎస్ఆర్ బిడ్డనని, దేనికి భయపడను అని, న్యాయం వైపు తాను నిలబడ్డానని షర్మిల స్పష్టం చేశారు.కొంగుచాచి న్యాయం అడుగుతున్నాం. మీరు న్యాయం వైపు నిలబడతారని అనుకుంటున్న. నేను మీ బలం, నేను మీ గొంతు. మీ బిడ్డగా ఇక్కడే ఉంటా. మీ కోసమే నా జీవితం అంకితం. న్యాయం కోసం ప్రతి ఒక్కరినీ ప్రార్థిస్తున్నా. దయచేసి తమకు న్యాయం చేయాలని ప్రజలను' వైఎస్ షర్మిల కోరారు.

# బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడు

### ప్రజాగళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో
### మేనిఫెస్టో పై కూటమి నేతలు వెల్లడి

**అమరావతి,మే2(వెలుతురు):**
బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడుగా ఉందని.. కూటమి మేనిఫోస్టోకు కేంద్ర సహకారం పూర్తిగా ఉందని కూటమి నేతలు తెలిపారు. కూటమి మేనిఫెస్టోలో ప్రాంతీయ సమత్యులత ఉందని.. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. టీడీపీ – జనసేన – బీజేపీ ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోపై కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు. ఇది ప్రజల గళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో అని చెప్పుకొచ్చారు. గురువారం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్, జనసేన ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. యువగళం, ప్రజాగళం, జనవాణిలు, కూటమి విడుదల చేసిన వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన 1లక్షా 30వేల వినతుల ఆకాంక్షల్లో నుంచి మేనిఫెస్టోను రూపొందించామన్నారు. జగన్ రెడ్డి తొత్తులతో కలిసి తయారు చేసిన మేనిఫెస్టో అట్టర్ ఎ÷–లాప్ అయ్యిందని.. చిత్తుకాగితంగా జనం దాన్ని చెత్త బుట్టలో



వేస్తున్నారని వ్యాఖ్యలు చేవారు. జగన్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని.. జగన్ మానసిక స్థితి దిగజారిపోయిందని విమర్శించారు. 'యువతను నట్టేట ముంచాడు, రైతులను దగా చేశాడు, ఉద్యోగస్తులను హింసించాడు. జగన్ రెడ్డిని జనాలు నమ్మడంలేదు' అని అన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని.. అందుకే అందరూ ఆదరించి పాలాభిషే కాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై ఉంటుందని... రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని కూటమి నేతలు వెల్లడించారు. కూటమి పాలపలో రివర్స్ పీఆర్సీలు ఉండవన్నారు. వాలంటీర్ల జీతాలు పెంచి ఆదుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి పేదలను ఆదుకుంటా మన్నారు. ఉచిత ఇసుక ఇస్తామన్నారు. ముస్లింలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మత సామరస్యంతో పనిచేసి అందరికి మేలు చేస్తామని తెలిపారు. పంచాయతీరాజ్ డిక్లరేషన్‌తో పంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు. 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్‌ను నివారించి మాఫియాను అరికడతా మని స్పష్టం చేశారు. కూటమి మేనిఫెస్టోతో రాష్ట్ర సర్వతోముఖా భివృద్ధి సాధ్యం అవుతుందని కూటమి నేతలు పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com